ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Dialy Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

చల్లగాను సుఖంగాను వుండుటకు
ధరించండి
చేనేత, ప్రింటెడ్ నూలు చీరెలు
సీజన్‌కు ఎంపిక రకాలు ప్రత్యేకంగా
ఆర్డరు నిచ్చినవి
బూల్ చంద్ అండ్ కంపెనీ
అబిడీస్ రోడ్ హైదరాబాద్ ఫోన్: 41233
(Khan & Sons)

గ్వాలియర్
సూటింగ్ అండ్ షర్టింగ్
పొడుపు పీసులు
(స్టాండర్డ్ గుడ్‌కట్స్)
చౌక ధర
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
స్వస్తిక్ టెక్స్‌టైల్స్
రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ ఫోన్ 75974
చిల్లర వ్యాపారుల ఎంక్వయరీలు నిర్వహించబడును

112644

సంపుటి : 12 సంచిక 194 * సికిందరాబాద్ 17—4—1972 సోమవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

# హానోయ్ నగరం, హైఫాంగ్ రేవులపై భారీయెత్తున విమాన దాడులు

## నిక్సన్ ఆదేశాల మేరకు యుద్ధాన్ని ఉధృతం చేసిన కొత్త పరిణామం

### 'అపోలో-16' ప్రయోగం

కేప్‌కెన్నడీ ఏప్రిల్ 16 (ఎ పి; రాయిటర్)

ముగ్గురు రోమగాములతో 'అపోలో-16' రోదసీ నౌకను అమెరికా నేటి మధ్యాహ్నం (భారత కాలమానం ప్రకారం రాత్రి 11-24 గంటలకు) ప్రయోగించినది

అతి పాటవమైన అగ్నిపర్వతాలఅన్వేషణ యిత్నంగా చంద్రమండలపై ఉన్న గుట్టలు తివ్వల గురించి పరిశోధనలకు మానవుడు చేసున్న ప్రథమ ప్రయత్నంలో రోమగాములు జాన్ డబ్ల్యు యంగ్ థామస్ కె మాటింగ్లీ జార్జస్ ఎం. డ్యూక్‌లు పయనిస్తున్న "అపోలో-16" కాటర్న్-5 రాకెట్ సహాయంతో అంతరిక్షంలోకి బయలు దేరినది

మొదట కొన్ని అవరోధాలు ఉత్పన్నమైనప్పటికి, నిర్ణీత కార్యక్రమం ప్రకారం అపోలో-16ప్రయోగం జరుగుతుంటంతోనూ సాగినది

ప్రయోగించిన తొమ్మిది నిముషాలకు అపోలో-16 గంటకు 14700 మైళ్ళ వేగంతో రోదసిలోకి దూసుకుపోతున్నది అంతా సక్రమంగానుందని అపోలో-16 రేడియో సందేశం పంపినది.

అమెరికా ఉపార్యక్షుడు స్పిరో టి అగ్న్యూ, జోర్డాన్ రాజు హుసేన్, సమారు ఐదు లక్షల మంది ప్రజలు కేప్‌కెన్నడీ తీరంలో అపోలో-16 ప్రయోగాన్ని వీక్షించారు.

### నగరంలో ఉష్ణాంశ

హైదరాబాద్ ఏప్రిల్ 16

గరిష్ఠ ఉష్ణోగ్రత: 36 సెం. డి
కనిష్ఠ ఉష్ణోగ్రత: 22 సెం. డి

### అనేక అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు ఉత్తర వియత్నామ్ ప్రకటన

సైగాన్ ఏప్రిల్ 16 (ఎ ఎఫ్ పి.)

హానోయ్‌నగర్ పరిసరాలలోనూ, హైఫాంగ్ రేవు పట్టణ పాంతంలోనూ అమెరికా నేడు భారీయెత్తున విమానదాడులను జరిపి పోరాట తీవ్రతను ఉత్తర వియత్నామ్ నడిగడ్డకు వ్యాపింపజేసింది

పెసిడెంట్ నిక్సన్ ఆదేశాల మేరకు జరిగిన ఈ దాడులు, ఇందో చీనా యుద్ధాన్ని తీవ్రతరం కావించిన పెద్ద పరిణామమనీ, ఈ దాడుల పర్యవసానం ఎలా ఉంటుందో చెప్పడంకష్టమనీ పరిశీలకులు అంటున్నారు

థాయ్‌లాండ్, గువామ్‌లలోని స్థావరాల నుండి బి లేరిన ఎనిమిది "బి-52" రకం జెట్ బాంబర్లు ఈ దాడులు జరిపాయి 17వ అక్షాంశరేఖ దాటివెళ్ళిన ఈ బాంబర్లు గతవారాలుగు సంవత్సరాలలో మొదటిసారిగా హైఫాంగ్ రేవుపై దాడిచేశాయి.

భారీ విమానాలవ ఈ బి-52 రకం విమానాలకు తోడుగా, సముద్రజలాలలోని విమానవాహక నౌకలనుండి. ఇతరత్రా మారక స్థావరాలనుండి లేచిన అనేక చిన్న తరహా విమానాలుకూడా దాడులలో పాల్గొన్నాయి ఈ చిన్న విమానాలసంఖ్య రెండువందలవరకు ఉండుండని అంటున్నారు

హానోయ్‌పథ్ హైఫాంగ్‌పట్ల కూడా అనేక విమానాలను కూల్చివేసినట్టు ఉత్తర వియత్నామ్ రేడియో ప్రకటించింది

విమానాలన్నీ సురక్షితంగా తిరిగి వచ్చినట్టు అమెరికన్ మిలిటరీ కమాండ్ ప్రకటించింది

హైఫాంగ్ పౌర ప్రాంతాలపై అమెరికన్ బాంబర్ దాడులనుగురించి హానోయ్ రేడియో, మమ్మారు మిగతా కార్యక్రమాలను అవిపేసే వత్తిళ్ళతో ప్రకటనలు చేసినది

ఎన్ని విమానాలు దాడులలో పాల్గొన్నదీ అధికారికంగా తెలియలేదు విమానాల సంఖ్య ఒకవేళ వందలసంఖ్యలో లేకపోతే యాభైకి తక్కువ ఉండవని అంటున్నారు

అయుధాగారాల పైన గిడ్డంగులపైన టక్కులను నిలవిన ప్రదేశాలపైన ఇంకా యుద్ధ తంతత్రాల కీలకమైన ప్రాంతాల పైన దాడులు జరిపినట్లు అమెరికా మిలిటరీ కమాండ్ ప్రకటించింది

రెండు లక్షల మంది జనాభాఉన్న హైఫాంగ్ రేవు పట్టణంలోని జనవాసాలపై బాంబులు పడకుండా, కేవలం రేవులోని స్థావరాలపై దాడులు జరిగిఉండటం దురభమని పరిశీలకులు అంటున్నారు.

విన్నెస్వ్య మండలానికి హైఫాంగ్ ఉత్తరంగా 450 కిలోమీటర్ల దూరంలోఉన్నది

దాడులకు వెళ్లినప్పుడు తమ విమానాల మీద మాత్ర క్షిపణుల్ని వదలగింపారన్నీ విమాన విధ్వంసకర శతఘ్నుల గర్జనలతో ఎమానాలను కూల్చుతామని ప్రయత్నించారనీ అమెరికన్లు తెలియజేసారు

అమెరికన్ విమానాలను కూల్చిన తమ సైనికుల పర్యను హానోయ్‌రేడియో శ్లాఘించింది ఈ యుద్ధంలో ఉత్తర వియత్నామ్ సాధించిన మనవిజయాలలో ఇదొకటిగా బ్యాళ్ళనిండ్ కైఫాంగ్ నగర రక్షణ దళాలకు హానోయ్ రేడియో తో హారు అర్పించింది

దక్షిణ వియత్నామ్‌లో "విన్‌లాంగ్" రాష్ట్రాన్ని విముక్తం చేసిన విమానదళాలకు ఇది శుభవార్తగా కూడా హానోయ్ రేడియో పేర్కొన్నది

అన్‌లాక్ తము ఆదీనమైనటు విన్ వియత్నామ్‌లో రేడియో ప్రకటించింది అన్‌లాక్‌లోని పట్టుస్థానాలను హత మార్చినట్టు కూడా ఈ రేడియో పేర్కొన్నది. అతే దక్షిణవియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ వార్త సరికాదనీ అన్‌లాక్‌లో ఇంకా పోరాటం కొనసాగుతున్నట్టు తెలియజేసారు

గత 24గంటలలోనూ అమెరికన్ బి-52 రకం విమానాలు అన్‌లాక్‌పట్టణ పరిసరాలలో తొమ్మిదిసార్లు దాడులు జరిపాయి దక్షిణ వియత్నామ్‌లో గత 24 గంటలలోనూ అమెరికన్, దక్షిణ వియత్నామ్ విమానదళాలు 488దాడులు జరిపారు ఇందో చైనా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇంతభారీ యెత్తునదాడులు ఇదివరకెప్పుడూ జరగలేదు

17వ అక్షాంశరేఖ, సైగాన్‌కుమధ్యఉన్న "బిన్ దిన్" రాష్ట్రం కమ్యూనిస్టు దళాల ఆదీనంలో ఉన్నట్టు కనిపిస్తున్నదని దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు

క్వినాన్‌వద్ద పోరాటంలో 86 మంది కమ్యూనిస్టు సైనికులుమరణించారు దక్షిణ వియత్నామ్ సైనికులు 31 మంది మరణించారు కృష్ణపట్టాదరాణికి చెందిన నౌకలు "క్వాంగ్ తి" రాష్ట్రం స్థావరాలపై అగ్నివర్షం కురిపించారు

బాస్టోన్ స్థావరం వద్ద భీషణ పోరాటం సాగుతున్నది.

కంబోడియా రాజధాని నాంపెన్‌లో విమానాశ్రయం వద్ద కమ్యూనిస్టు సైనికులు శతఘ్నులు పేల్చినట్టు రాయిటర్ వార్తాసంస్థ తెలియజేసున్నది

### మాధవసింగ్ మరి 70 మంది బందిపోటు దొంగల లొంగుబాటు

బౌరా, ఏప్రిల్ 16 (యు.ఎన్ ఐ)

మాధవసింగ్, మాజీస్‌సింగ్ హర్ బిలాస్, దూప్‌సింగ్, జగజీత్‌సింగ్, కళ్యాణ్ సింగ్, మొదలైన 70 మంది బందిపోట్లు తమ పూర్వ భయంకర జీవితాలకు స్వస్తిచెప్పి నేడు పశ్చాత్తాపానికి లొంగిపోయారు. వీరితో లొంగిపోయినవారినిసంఖ్య 1528 దాటుతున్నది

పేరుమోసిన బందిపోటు మాధవసింగ్ లొంగిపోవడానికి వచ్చినప్పుడు ధోవతికట్టుకొని, నిక్కరు లాల్చీలేసుకొని ఉన్నాడు లొంగిపోవడానికి ముందు తమ పూర్వ దుశ్చర్యలను క్షమించవలసిందిగా సమాజాన్ని భగవంతుని పారినూ ఒక విజ్ఞప్తి తమిళాడు

ఈ సన్నివేశాన్ని చూడడానికి సుమారు 50 వేల మంది జనం మండు టెండలోనూ తక్కువ చేయకుండా నిలబడ్డారు ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ అధ్యక్షత వహించారు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేఠీ బహిరంగసభలో మాటాడుతూ ప్రభుత్వానికి లొంగిపోతున్న బందిపోట కుటుంబాలకు సంపూర్ణ రక్షణ ఇందగలదని, కోరు తీర్పు అనంతరం తారిపట్ల ప్రభుత్వం పొసుగుతితో వ్యవహరించగలదని హామీ ఇచ్చారు.

ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాజస్థాన్ ప్రాంతాలలో సంవత్సరాలుగా తారిని నిర్మూలించడానికి ప్రత్యేక వ్యాయస్థానాలు ఏర్పాటు చేయగలమని శ్రీ జయప్రకాశ్ నారాయణ తారికిఇచ్చిన హామీలను పట్టుదలతో పాటించగలడని శ్రీ సేఠీ జాగ్రత్తం చేసారు

బందిపోట్ల లొంగుబాటుకు ఏప్రిల్ 30 చివరితేదీగా నిర్ణయించడమైనదని మరికొందరు బందిపోట్ల లొంగుబాటుకు అవకాశం కల్పించడానికి శాంతి మండలాన్ని చత్రపూర్, సాగోర్ ప్రాంతాలకు విస్తరించగలమనికూడా ముఖ్యమంత్రి ప్రకటించారు

ప్రభుత్వం కొన్ని నిర్ణయాలలో జోక్యం చేసుకోబోదని అయితే క్షమాభిక్ష కోసం నేరస్థులు పెట్టుకొనే అభ్యర్థనలపై మరణ శిక్షలను రద్దచేసి జీవితఖైదు శిక్షలకు తగ్గించగలదని ఆయన ప్రకటించారు

మాధవసింగ్‌ను హతమార్చినవారికి ప్రభుత్వం లక్ష రూపాయలు బహుమతి ప్రకటించింది అటువంటి కొద్దిమంది బందిపోట్లు మొరెనా జిలాలోని బరావటజిల్లాలో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ముందులొంగిపోయారు

ఈ విధంగా భయంకరులని పేరుమోసిన బందిపోట్లు లొంగిపోవడం చరిత్రలో కనీ వినీ ఎరుగని సంఘటన అని ఎంతోమంది వ్యాఖ్యానించారు.

### ఢాకా హోటల్‌లో బాంబు పేలుడు

ఢాకా, ఏప్రిల్ 16 (పి టి ఐ)

నగరంలోని అత్యంత అధునాతనమైన ఒక పెద్ద హోటల్‌లో విలాసనృత్యం జరుగుతుండగా నేటి పొయ్యంతం బాంబుపేలింది. ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

### కామరాజ్ అనుచరులు కాంగ్రెస్‌లో చేరిక

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి హెచ్. నీఆస్టిన్ ప్రకటన

కలకత్తా ఏప్రిల్ 16 (పి.టి.ఐ)

తమిళనాడు పట్టణ కాంగ్రెసు సిద్ధాంతాలవైపు పక్కువగా ఆకర్షితులవుతున్నారని, ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ హెచ్ నీఆస్టిన్ అన్నారు

శ్రీ కె కామరాజ్ అనుయాయులుబాలమంది కాంగ్రెసులో చేరుతున్నారని శ్రీ కామరాజ్ కూడా కాంగ్రెసు నాయకత్వం కోసం దరఖాస్తు పెట్టుకొంటే పార్టీ శిక్షణ కమిటీ తప్పక పరిశీలించగలదని అయన అన్నారు.

రాష్ట్రాలకు ఎక్కువ పాలనాధికారాలు ఉండాలన్న డి ఎం కె అభ్యర్థన అస్పష్టమైనదని కూడా ఆయన అన్నారు

### ప్రత్తి కొనుగోలు ధర నిర్ణయంపై కేంద్రం పరిశీలన

న్యూఢిల్లి ఏప్రిల్ 16 (పి టి ఐ)

భారత పత్తి కార్పొరేషన్ అభ్యర్థన మేరకు పత్తికి కొనుగోలు ధర నిర్ణయించే సమస్యను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది

వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ పరిశీలన ఆధారంగా పత్తికి కొనుగోలు ధర నిర్ణయించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ నిర్దేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఇందుకు సంబంధించిన ఇతరశాఖలు వర్గాలు జరుపుతున్నాయి

ఈ విషయం పై త్వరలోనే తుది నిర్ణయం తీసుకొంటారని భావిస్తున్నారు

## 11 మంది పోలీసు ఉద్యోగుల సస్పెన్షన్

### జార్జిరెడ్డి హత్యకేసు సందర్భంలో మరి ముగ్గురి అరెస్టు

హైదరాబాద్ ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ పి టి ఐ)

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి హత్యకు సంబంధించి గత శుక్రవారంనాడు చేపట్టిన జాలిగాన్ తక్కుడు శ్రీ జార్జిరెడ్డి హత్యను నిరసించిన విద్యార్థులలో 11 మంది పోలీసు ఉద్యోగులను సస్పెండ్ చేసారు

విద్యార్థులు శాంతియుతంగా నిర్వహించిన ఊరేగింపులో వైఫల్యానికిగాను సాధారణ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌తోసహా వారికింద ఉండు మంది పోలీసులను సస్పెండ్ చేసారు

హత్యకు కారకులైనవారికి గాలిస్తున్న పోలీసులు ధూల్‌పేటకు చెందిన పటు పహిల్వాన్ అనే వ్యక్తిని యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి నాయకుడు లక్ష్మీనింగ్ నాగార్జున ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి నాయకుడు సత్యనారాయణను అరెస్టు చేశారు సి హెచ్ నరసింహారెడ్డి అనే విద్యార్థి నాయకుడిని ఇదివరకే అరెస్టు చేశారు

జార్జిరెడ్డి కత్తిపోట్లకు గురౌతున్న సమయంలో అక్కడికి కొంతదూరంలోఉన్న పోలీసులు "మూగ ప్రేక్షకులుగా" ఉండిపోయారని చెప్పబడుతున్నది వారినే సస్పెండు చేసారు

ఈ హత్యకేసులో ప్రధాన ముద్దాయితో కలిసి ఐదుగురిదాకా ఉన్నారని మరో 8 మంది వారికి తోడ్పడ్డారని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు

ఉస్మానియా యూనివర్సిటి వైస్‌ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి నేడు ఛాన్సలర్ శ్రీ జడూభాయ్‌దేశాయ్‌ని కలుసుకొని యూనివర్సిటిలోని పరిస్థితి వివరించారు

ఐదవరోజు నాటి ఉద్యమానికిల్లా హాస్టళ్ళన్నిటినీ బాగుచేయవలసిందిగా విద్యార్థులను కోరామనీ, ఇటీవల సంఘటనల దృష్ట్యా హాస్టళ్ళన్నిటినీ మూసివేయాలని నిర్ణయం గ్రహించినట్టు తెలియజేసినట్టు అయన తెలిపారు

హాస్టళ్ళు తిరిగి తెరవనివ్వటం తిరిగి అడ్మిషన్లకై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని ఆయన తెలిపారు భవిష్యత్తులో యూనివర్సిటి హాస్టళ్ళలో వసతిగృహాలు అమలుచేసే పద్ధతిలో మార్పు ఉంటుందని ఆయన అన్నారు

### బద్రీవిశాల్ ప్రకటన

యూనివర్సిటి ఆవరణలో చాలకాలంగా సాగుతున్న దౌర్జన్య కార్యకలాపాలు శ్రీ జార్జిరెడ్డి హత్యకు దారితీసినదని తెలుసనీ ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను అని శ్రీ బద్రీవిశాల్ పిటి ఒక ప్రకటనలో తెలిపారు

పోలీసులు ఈ సంఘటనపై త్వరగా దర్యాప్తు జరిపి దోషులపై చర్య గైకొనాలని ఆయన కోరారు

జార్జిరెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ ఆర్ ఎస్ ఎస్ ను వెంటనే నిషేధించాలని ఎ వి యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరెడ్డి నగరంలో కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

### నేడు సంతాపసభ

సేవనల్ యూనియన సంయుక్త కన్వీనర్ ఒక ప్రకటనలోనూ శ్రీ జార్జిరెడ్డి హత్యను ఖండించారు ఆర్ కాలేజీలో రేపు

(మిగతా 2వ పేజీలో)

## నాలుగవ ప్రణాళిక కార్యక్రమాల పునఃపరిశీలన

### పెట్టుబడి తగ్గించిన వ్యవసాయ లక్ష్యాలు, కేటాయింపులలో సర్దుబాట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 16 (యు.ఎన్ ఐ)

నాలుగవ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలను సమగ్రంగా పునః పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రణాళికలో అశించిన లక్ష్యాలువారగా ఎందుకు నెరవేరలేదో తెలుసుకొనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనిర్ణయం గైకొన్నది

గతంలో కొన్నిరంగాలకు న్యాయంగా ఇవ్వవలసినంత ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల ఇప్పుడే పునః పరిశీలన అవసరమైనదని ప్లానింగ్‌శాఖ రూపొందించిన ఒక నివేదికలో పేర్కొన్నారు

వివిధ రంగాలమధ్య హెచ్చుతగ్గుల్ని నివారించడానికి ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలకు ప్రాధాన్యం ఇవ్వడానికి సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రయోజన కరమైనపథకాలను ముందుగా అమలు జరపడానికికూడా పునః పరిశీలన ఉపయోగిస్తుంది

వివిధ కార్యక్రమాలలో మార్పులు అవసరమని భావిస్తే 1972-78 సంవత్సరం రూపం ఇచ్చేటప్పుడు తగిన సరుబాట్లు చేసారు

రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రణాళిక ముసాయిదాను రూపొందించినప్పుడు 651 కోట రూపాయల పెట్టుబడి అవసరమవుతుందని అంచనావేసారు రెండు సంవత్సరాల కితం రాష్ట్ర ప్రణాళికను పామింగ్ కమిషనీ వారు జాతీయాభివృద్ధి మండలికి సమర్పించినప్పుడు పెట్టుబడి మొత్తాన్ని 420 కోట 60 లక్షల రూపాయలుగా పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం 24 కోట రూపాయలమేరకు సహాయం చేస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వం 180 కోట 60లక్షల రూపాయల మేరకు వనరును సమకూర్చుకొంటుందనీ భావించి ఈ పెట్టుబడి పరిమితిని నిర్ణయించారు.

వనరుల క్షీణపరిస్థితి దృష్ట్యా పామింగ్ కమిషనీ సూచనకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి. రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడిని 530 కోట రూపాయలకు తగ్గించింది పామింగ్‌కమిషన్ అంచనావేసిన పెట్టుబడి కంటేనూ తిరిగి మదింపువేసిన అంచనాలదృష్ట్యాకూడా ఈమొత్తం ఎక్కువ

ప్రణాళికలో మొదటి మూడు సంవత్సరాల కార్యక్రమాలు అమలుజరగాయిగనుక 1972-78 సంవత్సరానికి ఆయారంగాలకు కేటాయించిన మొత్తాలను ప్లానింగ్‌కమిషన్ ఆమోదించిందిగనుక, నాలుగవ ప్రణాళిక పెట్టుబడిని 486 కోట రూపాయలకు మదింపు చేయడానికి రాష్ట్రప్రభుత్వం ఒప్పుకున్నది ఇందుకు అనుగుణంగా వివిధరంగాలకు కేటాయింపులలో సర్దుబాట్లు కూడా చేసింది

నాలుగవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో అంటే 1969-72 మధ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక పై 267 కోట 20 లక్షల రూపాయలు ఖర్చు చేసింది 1972-73 సంవత్సరం ప్రణాళికకు రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ 106 కోట్ల రూపాయల పెట్టుబడిని నిర్ణయించింది 1973-74 సంవత్సరంలో అంతకుముందటి సంవత్సరం పెట్టుబడికంటే ఖర్చు 7 లేక 8 శాతం పెరుగుతుందని అనుకొంటే పెట్టుబడి 113 కోట్ల రూపాయలుగా భావిస్తే నాలుగవ ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన మొత్తం ఖర్చు 486కోట రూపాయలవుతుంది ప్రణాళికకు కేంద్రం ఇచ్చే మొత్తం సహాయం 240 కోట్ల రూపాయలు ప్రణాళిక పెట్టుబడిని 586 కోట్లనుండి 486కోటకు తగ్గించుకోవడంవల్ల వివిధ

(మిగతా 2వ పేజీలో)

### టూరిస్టు బస్సు, ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో 11 మంది మరణం

కటక్ ఏప్రిల్ 16 (పిటిఐ)

పశ్చిమ బెంగాల్‌లోని చందర్‌నగర్ నుండి పూరి వెడుతున్న ఒక టూరిస్టు బస్సు మరో ట్రక్కుతో ఢీకొన్న ప్రమాదంలో 11 మంది మరణించారు 30 మంది గాయపడారు. శుక్రవారం పటజాలకు ఎనిమిది కిలో మీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగింది

### సోషలిస్టుపార్టీనుండి రాజనారాయణ్ తొలగింపు

న్యూఢిల్లి ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేసినందుకు సోషలిస్టు నాయకుడు శ్రీ రాజనారాయణ్‌ను పార్టీనుండి అరుమాసాలవరకు నేడు సస్పెండ్ చేశారు

నేడిక్కడ సమావేశమైన సోషలిస్టుపార్టీ జాతీయ అడ్హాక్ కమిటీలో సుదీర్ఘ వర్గ అనంతరం మెజారిటి వోటుతో ఈవిరంగం తీసుకొన్నారు

నిర్ణయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుదండావతే పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు వోటింగ్ వివరాలను ఆయన తెలుపలేదుకాని తీర్మానానికి అనుకూలంగా "పెద్ద మెజారిటి" లభించినదని మాత్రం చెప్పారు.

శ్రీ రాజనారాయణ్ పై చర్యకు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తీర్మానం ప్రతిపాదించిన మీదట సంయుక్త కార్యదర్శి శ్రీ రామశంకర్ కౌశిక్ అడ్హాక్ కమిటీ సమావేశం నుండి వాకౌట్ చేశారు

అడ్హాక్ కమిటి నిర్ణయం వెంటనే వెంటనే శ్రీ రాజనారాయణ "అధికార [illegible] మాదిపన్నుసరించి [illegible] సమాచారం తెప్పాలి" పార్టీ కార్యకర్తలకు విలువయిచ్చారు

### వచ్చేనెల పోటీసభలు

అలహాబాద్, ఏప్రిల్ 16 (యు.ఎన్ఐ)

అఖిలభారత సోషలిస్టుపార్టీ (రాజనారాయణ్ వర్గం) నభలు వచ్చేనెల 13-14 తేదీలలో యిక్కడ జరుగుతాయని సోషలిస్టుపార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ నితీష్ అగర్వాల్ నేడు ప్రకటించారు

## అతిస్వల్ప కాలంలో దక్షిణ మధ్య రైల్వే సమర్థవంతమైన పాత్ర

### రైల్వే వారోత్సవాల ముగింపుసభలో జె. బి. రావు ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 16

దక్షిణమధ్యరైల్వే అతిస్వల్పకాలంలోనే అత్యంత సమర్థవంతమైన పాత్ర నిర్వహించినదని రైల్వే బోర్డు మాజీ సభ్యుడు శ్రీ జె బి రావు నేడు ప్రశంసించారు

సికింద్రాబాద్ రైల్వే స్టేషనులో శుక్రవారం రైల్వే వారోత్సవాల ముగింపు సభలో ప్రసంగిస్తూ శ్రీ రావు. పాకిస్తాన్‌తో యుద్ధం జరిగినప్పుడు రైల్వేలపై చాలా పెద్ద భారం పడిందని అన్నారు అనేక అవరోధాలు ఉన్నప్పటికీ రైల్వే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం రైల్వేల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు ఈ విషయంలో రైల్వేలు యింతవరకు సాధించిన ప్రగతి ఎలుగు అభినందనీయమైనదనీ అస్థాయి చేరుకోవడానికి వర్ధమాన పరిస్థితులకు అనుగుణంగా రైల్వేలు అభివృద్ధి సాధించాలని శ్రీ రావు చెప్పారు దక్షిణమధ్యరైల్వే అశయాలను సాధించడంలో విజయమందిన పూర్తి సహకారం లభించగలదని ఆయన ధృఢవిశ్వాసం వెలిబుచ్చారు

దక్షిణమధ్యరైల్వే జనరల్‌మేనేజరీ శ్రీ ఎం థామసీలీ అంతకుముందు అతిథులను స్వాగతం పలుకుతూ దక్షిణమధ్య రైల్వేలో చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాలను వివరించారు 1971-72 సంవత్సరంలో దక్షిణమధ్య రైల్వే ఆదాయం 185 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని జనరల్ మేనేజర్ అన్నారు 1970-71 సంవత్సరంలో ఆదాయం 87 కోట్ల 48 లక్షల రూపాయలు

ఆందోళనలు బంద్‌లవల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, నిర్ణీతవేళల ప్రకారం రైళ్ల రాకపోకలు సాగేవిధంగా ప్రజలు సహకరించాలని శ్రీలీ తమ ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు

కోటి 39 లక్షల రూపాయలవ్యయంతో కాజీపేటలో డీజిల్ లోకోషెడ్‌ను నిర్మిస్తున్నారు అయిన తెలిపారు

భారత-పాకిస్తాన్ యుద్ధంలో పశ్చిమ సెక్టరుగా సేవలేసినందుకు ఎద్దశ్రీఅవార్డు పొందిన దక్షిణరైల్ సూపరింటెండెంట్ శ్రీ జగదీశ్‌లాల్ కూడా వారోత్సవాలకు హాజరైనారు

రైల్వే వారోత్సవాల అవార్డులు సమర్థవంతమైన సేవకు కిరీటం ఇతర బహుమతులకు శ్రీ జె బి రావు ప్రధానం చేశారు.

సీనియర్ డివిజనల్ జనరల్ మేనేజర్ శ్రీ కె దేవదాస్ వందన సమర్పణ చేసారు

### జపాన్ నవలాకారుడు కవాబటా ఆత్మహత్య

టోక్యో ఏప్రిల్ 16 (రాయిటర్)

నోబెల్ బహుమతి పొందిన ప్రసిద్ధ జపాన్ నవలాకారుడు యసునారి కవాబటా జపానగరంలో ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ప్రకటించారు.

## ఇండియాతో సంబంధాల మెరుగుదలపట్ల చైనా అనాసక్త వైఖరి

న్యూఢిల్లి ఏప్రిల్ 16 (పి.టి.ఐ)

భారత పాకిస్తాన్‌దేశాలమధ్య సత్వరం కుదిరిన దక్షిణఆసియాలో తమకు స్థానం లేని పరిస్థితి ఏర్పడితేతప్ప భారతదేశంతో సంబంధాలు మెరుగుపరచుకోవాలనే యోచన చైనాకు లేదని అక్కడ్డులైన పరిశీలకులు భావిస్తున్నారు

అమెరికన్ విద్యార్థుల బృందంతో మాటాడుతూ చైనా ప్రధాని చౌఎన్‌లై చెప్పినమాటలు పై అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి ఆగస్టు పై పూర్తి పాలకుల కరారంనాడు హాంకాంగ్‌లో విడుదల చేశారు

ఆ ప్రకటన దృష్ట్యా చౌఎన్‌లై ఈ 89ంది అభిప్రాయాలు వ్యక్తంచేసినట్టుగా భావించవలసి ఉన్నది

తూర్పు పాకిస్తాన్‌లో యాహ్యా ఖాన్ దారుణకృత్యాలు జరపాడు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదేశ ప్రజలపక్షంగా భారత సైనిక చర్య పలితంగా ఏర్పడింది పాకిస్తాన్‌లోను చైనాలోను కూడా "విజయమైన జాతీయ స్వయం నిరయాధికారాన్ని" చైనా బలపరుస్తున్నది భారతవిదేశాంగ విధానం చైనావట్ల దుడుకుతనాన్నే ప్రదర్శిస్తూ వచ్చింది దలైలామాకు, లాబెటన్ శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వడం దానికి ఉదాహరణ

భారతదేశం సూచించే పక్షంలో దౌత్య సంబంధాలను రాయబార స్థాయికి పెంచడం లేక వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోవడానికి చైనా అంగీకరించవచ్చుకాని భారతదేశంతో సంబంధాలు పెంపొందించుకోవాలని ఉత్సాహంకాని ఆతృత కాని చైనాకు లేదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు

ఇప్పుడు చైనాకుగల ప్రధాన సమస్య సోవియట్ యూనియన్‌వల్ల ప్రమాదం కలుగవచ్చు అణ్వస్త్రదాడి సైతం జరగవచ్చునన్న భయమనేది నుస్పష్టం

అణ్వస్త్ర రాజ్యాలలో స్థానసంపాదించుకొన్నా ఇప్పటివరకు తాము సమకూర్చుకొన్న అణ్వాయుధాలు, సోవియట్ అణ్వస్త్రబలంతో సరితూగలేదన్న విషయం చైనాకు తెలుసు అందుకాలో చైనా సంబంధాలు ఏర్పరుచుకోవడానికి తైవాన్ విషయంలో వైఖరి సడలించుకోవడానికి కూడా అదే కారణంగా భావించవచ్చు

ఇటీవలి భారత-పాక్ యుద్ధకాలంలోను, ఆ ఏమ్మటనూ టిబెట్ బంగ్లాదేశ్ సమస్యలకుగల పొలికను చైనా ప్రకటనలు పేర్కొనడం, మొన్నటి చౌఎన్-లై వ్యాఖ్యలు గమనిస్తే టిబెట్ విషయంలో చైనాకు ఇప్పటికీ భయాందోళనలు ఉన్నట్టు స్పష్టపడుతుంది

భారత దేశంతో పరం కొనసాగించడంలో పాకిస్తాన్‌పలు ఉపయోగం ఉంటుందా లేదా అనే విషయం చైనీ పరిశీలనలో ఉన్నది ఇటీవలి యుద్ధంలో కలిగినపరాజయ పరిణామాలు అయోధాలను పాకిస్తాన్‌కు చైనా సరఫరా చేసింది

అయితే భార

# బంగ్లాదేశ్ నుండి ఆయుధాల రవాణా నిరోధానికి చర్యలు

## ఉభయదేశాలలోని తీవ్రవాదులు చేతులు కలపకుండా కట్టుదిట్టాలు

ఢాకా ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

భారతదేశంలోకి అక్రమంగా ఆయుధాల తరలింపు వ్యక్తులు రాకపోకలను నిరోధించడానికై సరిహద్దులవెంట అప్రమత్తంగా ఉండవలసిందిగా బంగ్లాదేశ్ రైఫిల్స్ దళాలకు ఆదేశాలు జారీఅయినట్టు అధికారవర్గాలికి చెందినవారు తెలిపారు

బంగ్లాదేశ్‌లోని విప్లవవాదులు లోగడ పాకిస్తాని సైన్యాలతో చేతులుకలిపినవారు సరిహద్దుదాటి భారతదేశంలోని విప్లవవాదులతో సంబంధాలు పెట్టుకోవడానికి యత్నాలు జరుపుతున్నారన్న వార్తలు అందడంతో ముందుజాగ్రతగా ఈ ఆదేశాలు జారీచేశారు

భారతదేశంతోగల 2600కిలో మీటర్ల సరిహద్దులవెంట అహోరాత్రాలు అప్రమత్తంగా కావలాకాయవలసిందిగా బంగ్లాదేశ్ రైఫిల్స్‌ను ఆదేశించారు

తీవ్రవాద విప్లవకారులు వత్యేకి చిమావోయిస్టులతోనహా సిరాజ్‌సికార్ అల్ ఉద్దీన్, అబుల్‌హక్‌ల అనుయాయుల అజ్ఞాతవాసంనుండి బయటికివచ్చి సరిహద్దు జిల్లాలలో సంచరిస్తున్నట్టుగా వార్తలుఅందినవి

ఈ విప్లవవాదులు ఇటీవలి కాలంలో ఖుల్నాజిలాలోని పకీర్‌హాట్, రాజషాహి జిలాలోని అక్షరామ్‌రాజినగర్ ప్రాంతాలలో ఉద్యతంగా కార్యకలాపాలు సాగిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి, భారతదేశానికి వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నారు వారిలోకొందరు పశ్చిమబెంగాల్‌లోని విప్లవవాదులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని యత్నిస్తున్నట్టు తెలుస్తున్నది

ఈ విప్లవవాదులేకాకలోగడ పాకిస్తానీ సైన్యంతో చేతులు కలిపినవారు సైతం అభ్యుదయకరశక్తులుమంటూ వసుత అనిశ పరిస్థితులను ఉపయోగించుకోవాలని యత్నిస్తున్నారని అధికారవర్గం వారు పేర్కొన్నారు

ఓటమికి ముందు తిరోగమిస్తున్న పాకిస్తానీ దళాలు వదలిపెటిపోయిన ఆయుధాలను ప్రజలకు పంచిపెడుతూ, ప్రస్తుత ప్రభుత్వంపై తిరగబడమని వారు ప్రచారం చేస్తున్నారు.

సరిహద్దు దాటించి భారత దేశంలోకి ఆయుధాలను దొంగరవాణా చేస్తూ వారు లాభాలు ఆర్జిస్తున్నారు ఈ తిరుగుబాటు శక్తులు ప్రధానంగా ఖుల్నా జెస్సోర్, రాజ్షా రాజషాహి, దినాజ్‌పూర్ జిల్లాలలో కార్యకలాపాలు సాగిస్తున్నారు

## ప్రకాశికలో సర్దుబాట్లు

(1వ పేజీ తరువాయి)

రంగాల కేటాయింపులలో సర్దుబాట్లు జరిగాయి 1969-72 మధ్య మొత్తం పెట్టుబడిలో 12శాతం వ్యవసాయానికి వినియోగించారు ప్రణాళిక చివర రెండుసంవత్సరాలలో ఈ వాటా 11.8 శాతానికి, 11.1 శాతానికి తగ్గవచ్చు. వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్‌కు మొదటి మూడు సంవత్సరాలలోనే వాటా ధనాన్ని సమకూర్చి ఉండటంవల్ల ఈ స్వల్పమార్పు వస్తున్నది

సహకారానికి, సమాజాభివృద్ధికి 4.4 శాతం 4.6శాతం లోగడ కేటాయించాయి ఇరిగేషన్ విషయంలో పథకాల అమలు రెండు సంవత్సరాలలో కేటాయింపులు 24.7శాతం నుండి 19.1 శాతానికి 19.4 శాతానికి తగ్గుతాయి.

విద్యుచ్ఛక్తి పథకాల వ్యయం 42.6 శాతం నుండి 39.9 శాతానికి 39.6 శాతానికి తగ్గుతుంది

పరిశ్రమలు, గనుల అభివృద్ధికి సంబంధించిన వ్యయంతో స్వల్పమైన మార్పు ఉంటుంది

రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలకు ఇంతకు పూర్వం కేటాయించిన మొత్తం కంటె, వచ్చే రెండు సంవత్సరాలలో దీనికి ఖర్చు 28శాతం నుండి 4శాతానికి పెరుగుతోంది ఇది ఉద్యోగావకాశాలుఉన్న పథకం కావడంవల్ల కేటాయింపును పెంచారు.

1969-72మధ్య సాంఘిక సేవాకార్యక్రమాలకు 98శాతం విధులు కేటాయించారు ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో ఈ మొత్తాన్ని 17.6శాతానికి పెంచుతున్నారు గత మూడు సంవత్సరాలలో తక్కువ ఖర్చు చేసిన లోపాన్ని సరిదిద్దుకోవడానికి ఈ పెరి ఈ మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నారు.

# టిప్పుసుల్తాన్ గురించి సోవియట్ కథ

సుప్రసిద్ధ భారతవిద్యావేత్త విక్రమసింహన్ కోవ్ వ్రాసిన ఒక కథను మాస్కోలోని నౌకా పరిశోధన సంస్థ ముద్రించింది దానిపేరు "మైసూరు సింహం" భారత చరిత్ర ఎంతో నాటకీయంగావున్నదనిపించే 18వ శతాబ్దంనాటి ఆంగ్ల-మైసూరుయుద్ధాల కాలపు ఘటనలను దానిలో వివరించారు

రసహీనంగా భారతీయ ఘటనలన్నీ పేర్కొని చెప్పడంగాక ఆక్షరసోవియట్ పాఠకులకు అనాటి బాలారక్షణాన్ని, మానవ స్వభావాన్ని, భవితవ్యాన్ని, చెప్పడం రచయిత వుద్దేశం 18వ శతాబ్దం చివరలో దక్షిణభారతదేశంలో జరిగిన ఘటనలలో ఎంతో ప్రక్షుభితమైన ఘటనలున్నాయి వాటన్నింటినీ రచయిత చాలా జాగ్రతగా చదివి వేరు జేమ్స్ బట్లర్ అనే బీద ఇంగ్లీషువాడు తూర్పు ఇండియా కంపెనీ నౌకాశ్రయంలో కాలుపెట్టి భారతదేశం వచ్చేదాంతో కథ సాగి చెరి భారతదేశం వచ్చేడు ఇక్కడ జరిగిన భయానక సంఘటనలను స్వయంగా చూసేడు.

అవి భారతదేశ భవితవ్యం నిర్ణయించబడుతున్న రోజులు పెద్దరాలి తరువాత ఆయనకొడుకు టిప్పుసుల్తాన్‌ల పాలనలో మైసూరు బ్రిటిష్ విజేతల వక్రత్రోళలోపలి వుంది అప్పటికి వారినేకి దేశ రాజ్యాల చితించేరు అదు వ్యవహారం మాటున మీద పెత్తనం సంపాదించివున్నారు. బ్రిటిష్‌వారు వలిత్వర్తులు మాత్రమే కారనీ, తమకు పరమశత్రువులనీ మైసూరు నాయకులు గుర్తించేరు మైసూరును నొక్కివేస్తే తప్ప భారత దేశాన్ని జయించలేమని బ్రిటిషరు గ్రహించేరు అందుచేతనే ఆంగ్ల-మైసూరు యుద్ధాలు అంత కూరంగా అంత పట్టుదలగా కొనసాగేయి ఎన్నో వ్యతిరేక పరిస్థితులున్నా మైసూరు సేనలు ఆంగ్లేయుల్ని అనేకమార్లు ఓడించి తరిమేశాయి

చరిత్ర పనిద్దిగలవారు, సామాన్యులు అనేకమంది భారతీయులు, పెంచివారు, బ్రిటిషువారు ప్రకటించిన కోవ్ కథలో కనిపిస్తారు వారిలో టిప్పుసుల్తాన్ది చాలా ఆసక్తిదాయకమయిన మూర్తి ఆయనను చిత్రించడంలో రచయిత కృతకృత్యుడయ్యేడనాలి. టిప్పుసుల్తాన్ విజయాలను, ఆయన తమ విషయంలో కనబరచిన శత్రుత్వాన్ని బ్రిటిష్‌వాళ్ళు మంచిపోలేదు భారత దేశంలో మరే చారిత్రక వ్యక్తినిగురించి కన్న టిప్పుసులాన్‌ను గురించి వారు ఎంతో వాసేరు నమ్మకి దొహినిగా, చలన చిత్రమైన మూరుబిగా చిత్రించేరు అదు వ్యవహారం మాటున "మైసూరు సింహం" నిజ స్వభావం మాటు పడిపోయింది ఈకథలో టిప్పు సులాను దుర్మార్గుడైనా ధైర్యశాలిగా బలహీనతలు కొన్ని వున్నా తలెత్తిగిల వాడుగా విశ్వాసనీయుడుగా, పట్టుదల గలవాడుగా మనకు కనిపిస్తాడు. టిప్పు సులాను శత్రువులను ఓడించి తాను వూపిరి తీసుకొంటూ మంచి పుచ్చదశలో రాజ్య పాలన సాగిస్తున్న ఘటంతో కథ ముగుస్తుంది

కథలో చారిత్రక భాగం అధికం రచయిత కల్పన భాగం స్వల్పము

ఏడాదికేడాదికి సోవియట్ పాఠకులలో భారతదేశ చరిత్రయెడల ఆసక్తి పెరుగుతూంది భారతదేశ గత చరితను సులభంగా సామాన్యానికి చెప్పగల పుస్తకాలకై డిమాండు పెరుగుతూంది. కథ రూపం ఇచ్చినా, భారతదేశపు మొన్న మొన్నటి చరిత్రను, ఆ చరిత్రకు సంబంధించిన సమస్యా వస్తువులను గత శతాబ్దిలో స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధులను గురించి వారు తెలిపే ఈ కథకు మంచి స్వాగతం లభిస్తుంది

ఎల్. అలమేల్

# ముఖ్యమంత్రి హామీపై మరాఠ్వాడా యూనివర్సిటీ ఉద్యమం విరమణ

బొంగాబాయి ఏప్రిల్ 16 (పిటిఐ)

మరాఠ్వాడాకు ప్రత్యేక కృషివ్యవసాయ విశ్వవిద్యాలయంకోసం వారంరోజుల ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నారు

బొంబాయిలో నిర్వహించిన "కృషి విద్యాపీఠ కన్వీనర్సమిలి" ఏతేది ఒక ప్రకటన చేస్తూ ఈ జూన్ పారంభంనుండి మరాఠ్వాడాలో వ్యవసాయయూనివర్సిటి కేంద్రాన్ని పారంభించగలమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసారు కాబట్టి ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నట్టు తెలియజేశారు

ఔరంగాబాదు ఏప్రిల్ 16

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీరామనివాస్‌మిర్దా ఈనెల 22వ తేదిన ఢిల్లీనుండి విమానంలో బయలుదేరి ఉదయం 8 గం. ల 10 నిలకు నగరానికి వస్తారు ఆయన ఈనెల 23వ తేది రాత్రి 7గంటలకు ఇక్కడనుండి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళతారు

పెందలకడ నగరంలో ఆంధ్రప్రదేశ్ కిరాణా వ్యవహారాల సంఘం, ఆంధ్రప్రదేశ్ హోటళ్ళ సంఘాల ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలుకుతారు

గృహదిహాలు టోపిదేలు తప్ప తక్కిన కేసులను ఉపసంహరించుకోగలమని ముఖ్యమంత్రి ప్రకటించారు

శ్రీ నాయక్ ప్రకటన రాగానే పర్భనీలో ప్రజలు మిఠాయిలు పంచిపెట్టారు

## కేంద్రమంత్రి మీర్దా ఈనెల 22వ తేదీన నగరానికి రాక

హైదరాబాద్ ఏప్రిల్ 16

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీరామనివాస్‌మీర్దా ఈనెల 22వ తేదిన ఢిల్లీనుండి విమానంలో బయలుదేరి ఉదయం 8 గం. ల 10 నిలకు నగరానికి వస్తారు ఆయన ఈనెల 23వ తేది రాత్రి 7గంటలకు ఇక్కడనుండి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళతారు

పెందలకడ నగరంలో ఆంధ్రప్రదేశ్ కిరాణా వ్యవహారాల సంఘం, ఆంధ్రప్రదేశ్ హోటళ్ళ సంఘాల ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలుకుతారు

## జార్జిరెడ్డి హత్యకేసు

(1వ పేజీ తరువాయి)

ఉదయం 11 గంటలకు జరుగు సంతాప సభలో పాల్గొనవలసిందిగా విద్యార్థులందరికి ఆయన విజ్ఞప్తి తెలియజేశారు సభలో పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా విద్యార్థులకు నగర విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్ నరానంద్ విజ్ఞప్తి చేశారు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కమిటీ శ్రీ వి డి విజయకుమార్ అధ్యక్షతన సమావేశమై శ్రీ జార్జిరెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు ఈ సంఘ సభ్యులు పటమట పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేశారు

## అంధ్రప్రదేశ్ ఎస్ టి విద్యార్థిపరిషత్‌కు సంబంధాలున్నట్టు ఆరోపణ

ఆంధ్రప్రదేశ్ పోలీసు కార్యాచరణ సంస్థ కన్వీనర్ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో ఆర్. ఎస్. ఎస్. దాంతో సంబంధాలున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యూనివర్సిటీలో సాగిస్తున్న కార్యకలాపాలవల్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు

పెనుభాస్వాలకు నిషేధాజ్ఞలు జారీచేసి నప్పటికికూడా యూనివర్సిటీలో ఆర్. ఎస్. ఎస్ శాఖలు నిత్యం నిర్వహిస్తూవచ్చినదని ఆ సంస్థకు చెందిన వ్యక్తులు, విద్యార్థులు, మాజీ విద్యార్థులు, విద్యాశాఖాధికారులు యూనివర్సిటి హాస్టళ్లలో వేళ్ళూతుకుపోయారని ఆయన అన్నారు. విద్యార్థి సంఘం వలె స్వామిక సంస్థ అని చెప్పుకోవడమంటే జనసంఘం మతతత్వం లేనిదనంగా చెప్పుకోవడం వంటిదేనని ఆయన అన్నారు.

## భుట్టో పట్ల పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ విశ్వాస ప్రకటన

ఇస్లామాబాద్, ఏప్రిల్ 16 (పి టి ఐ)

ప్రెసిడెంట్ అల్బుకర్‌అలీ భుట్టో పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ నిన్న తీర్మానించింది

## బి. టెక్. పరీక్ష ఫలితాలు

HYDERABAD, April 16.

The following have passed V/V Semester only: 363 371 380 383.

**B.Tech. V/V (II-Semester) Chemical Plant Engineering**

FIRST DIVISION WITH DISTICTION

110 Dasari Ram Babu
101 Arun Kumar Goyal.
98 Satish Chandra Agarwal.
109 102 104 120 105 97 107 114 117 113 112 115 118 111 116.

FIRST DIVISION

99 100 103 106 and 119.

SECOND DIVISION

96 and 108

**B.Tech. V/V (I-Semester) Chemical Engineering**

346.

**B.Tech. IV/V II-Semester Chemical Engineering**

287 288 289 290 291 292 293 294 295 296 298 299 300 301 302 303 304 305 306 307 308 309 311 312 315 315 316 317 318 319 320 322 323 324 327 328 329 330 331 332 333 334 335 336 338 339 340 341 342.

326 and 337 promoted, failed in Transport Phenomena

**B.Tech. IV/V II-Semester Chemical Plant Engineering**

Passed: 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 and 121.

**B.Tech. IV/V I-Semester Chemical Engineering**

Passed: 251 252 253 254 255 256 257 258 259 261 262 264 265 266 267 268 269 270 272 273 274 275 277 278 279.

281 has completed the examination.

260 promoted, failed in Thermodynamics, 280 proted, failed in Heat Transfer

**B.Tech. III Year University College of Technology only**

Passed: 192 193 194 196 197 198 199 201 203 205 206 207 208 209 210 211 212 214 216 217 219 221 222 224 225 226 227 228 230 231 232 233 234 235 236 237 238 239 240 241 242 244 245 and 247.

Following candidates who have failed in not more than two subjects (s) as mentioned against their Roll Nos. are permitted to proceed to the next higher class bu they shall not be allowed to appear for the next higher examination unless they pass in the subject (s) in which they have failed now:

191 Maths and Chemistry; 200 Maths and Chemistry; 202 Maths and Chemistry; 204 Chemistry; 213 Mathematics; 215 Mathematics; 218 Chemistry; 220 Chemistry; 223 Chemistry; 229 Mathematics; 243 Chemistry.

**B.Tech. II Year University College of Technology OU only**

Passed: 131 133 134 135 136 137 139 141 142 143 144 145 146 147 148 149 150 152 153 154 155 156 157 158 159 160 161 162 163 164 165 166 167 168 170 171 172 173 174 176 177 179 180 181 182 183 184 185 186 and 189.

187 188 have completed the examination.

Following candidates who have failed in not more than two subject (s) as mentioned against their roll Nos. are permitted to proceed to the next higher class but they shall not be allowed to appear for the next higher examination unless they pass in the subject (s) in which they have failed now:

132 Maths, Chemistry; 138 Physics; 140 Physics and Chemistry; 151 Mathematics; 175 Physics; 178 Physics and Chemistry.

**Results of M.Tech. IV-Semester. Chemical Engineering Examination held in December 1971**

Following is the provisional list of successful candidates:

**Plant design**

59 B. Ramchandra Rao.
58 S. Bhaskar Rao.
56 Aneesuddin Ahmed.
57 B Chandraiah.

**Transfer process**

172 C. Radhakrishna has passed the examination in Second Division.

## విశిష్ట సేవచేసిన 35 మంది రైల్వే ఉద్యోగులకు అవార్డులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 16 (పిటిఐ)

విశిష్టమైన సేవచేసినందుకు 35 మంది రైల్వే ఉద్యోగులకు రైల్వేమంత్రి శ్రీహనుమంతయ్య నిన్న అవార్డులు ప్రదానం చేశారు

హిందీ, ఇంగ్లీషు భాషలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులనుకూడా హనుమంతయ్య ప్రదానం చేశారు

## పూరి-కోణార్క్‌మధ్య మెరైన్‌డ్రైవ్ నిర్మాణానికి నిర్ణయం

భువనేశ్వర్, ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

పూరి-కోణార్క్ మధ్యగల 32 కిలోమీటర్ల నడుమ తీరం పొడవున మెరైన్ డ్రైవ్ నిర్మించాలని ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రీయ అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఆర్ ఎన్. సింగ్ దేవ్ నేడిక్కడ ఈ విషయం వెలడించారు

ఈ మెరైన్‌డ్రైవ్ నిర్మాణానికి నుమారు 2 కోటి రూపాయలు ఖర్చవుతుంది.

# 'సాంఘిక ప్రయోజనంలేని ఆధునికత నిరర్థకం'

## ఉరూరచయితల మహాసభలో శాసన సభ్యుడు రహమత్ అలీ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్ ఏప్రిల్ 16

అభ్యుదయ సాహిత్యంకంటె ఆధునిక సాహిత్యం ఎందుకులిన్నమైనది విశిష్టమయినది స్పష్టంగా నిర్వచించేనే ఆధునికసాహిత్యం తన ప్రత్యేకత నంతరించుకుటుందిగానీ తనదంటూ ఏమీలేకుండా అయోమయంగా వ్యవహరిస్తే ప్రయోజనం ఉండదని శాసనసభ్యుడు వ్రతికా రచయిత శ్రీ రహమత్ అలీ నిన్న ఆధునిక ఉర్దూ రచయితల మహాసభలో అన్నారు

అభ్యుదయ రచయితల ఉద్యమంతో తనకు ఒకనాడు సంబంధం ఉన్నదనీ, ఈనాడు ఉద్యమం దాదాపు అంతరించినట్టేననీ ఈ విషయం అంగీకరించడానికి తాను వెనుకాడబోననీ అయితే అంతకంటె ఉత్తమ ప్రయోజనాలు సాధిస్తామని చెప్పి తలత్తుకొన్న ఉద్యమాలు తాము సాధించేది నిండుగా భిన్నమైనదీ లేనిదీ ముందు తెలుసుకొని ఇతరులకు స్పష్టంచేయాలని ఆయన ఈ సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు

అభ్యుదయ రచయితల ఉద్యమం పుట్టి పెరిగినన్నాటికంటె నేడు చరిత్ర చాలా పురోగమించింది. పరిస్థితులు మారినవి పెక్కు కారణాలవల్ల అభ్యుదయ రచయితల ఉద్యమం అంతరించింది తమది విభిన్నమైన సాహిత్యోద్యమమనీ అంతకంటె ఉన్నతమైనదనీ, ఉత్తమమైనదనీ చెప్పుకొంటున్న సాహితీ బృందాలు ఇటీవల కాలంలో చాలా వెలసినవని అభ్యుదయ రచయితలు సాధించలేని లక్ష్యాన్ని ఈ రచయితలు ఎలా సాధించగలరో చెప్పలేక పోయినారు కనీసం అదే విధమైన స్వభావం మాటు కూడా చెప్పలేకపోతున్నారు

అభ్యుదయ రచయితల ఉద్యమం కాలానుగుణమైన కొత్త లక్ష్యాలను కార్యక్రమాన్ని నిర్వచించుకోలేక పోయింది. చివరకు ఈ సంస్థయే ఈ ఉద్యమాన్ని కబళించి వేసింది ఈ కొత్త ఉద్యమాలు అంతకంటె ఉత్తమమైన స్పష్టమైన ఆదర్శ, సామాజిక, నైతిక, ఆత్మీకలక్ష్యాలను, విలువలను, విధానాలను, కార్యక్రమాలను సంతరించుకోవాలి

కిషన్‌చందర్ అలసిపోయినట్టున్నాడు. రాజేంద్రసింగ్ బేడీ ఉద్యమం కూడా తగ్గిపోయింది

మరూమ్ ఈ భౌతిక ప్రపంచంలోనే లేడు. అభ్యుదయ రచయితల ఉద్యమం ప్రసాదించిన ఈ మహారచయితలలో దీటయిన రచయితలను కవులను ఈ ఆధునిక సాహిత్యోద్యమాలు కూడా ఇవ్వగలిగినన్నాడే ఈ ఉద్యమాలు వ్యక్తిత్వాన్ని సంతరించుకుంటాయి అంతేగాని పాశ్చాత్యదేశాలలో వచ్చిన "ఆబ్సర్డ్ జనరేషన్" సాహిత్యం వంటి సాహిత్యం మనదేశంలో కూడా వస్తున్నా వచ్చినా అది అసంతృప్తిని, కోపాన్ని, అరాచకతను వ్యాపింపజేసి తప్ప నిర్మాణాత్మకమైన స్పష్టమైన విధానాన్ని దేనినీ ఇవ్వజాలదు

"పేదలకు, ధనికులకుమధ్య వ్యత్యాసం అనుదినం పెరిగిపోతున్నది. "గుత్త పెట్టుబడిదారు భూస్వాముల దోపిడీని ప్రతిరోజు కింపే చైతన్యం ప్రజలలో తలెత్తుతున్న నేటి దశలలో దీనిని మరింత శక్తివంతం చేసి ప్రజలను కార్యోన్ముఖం చేసే శక్తిగల సాహిత్యాన్ని ఇవ్వడం నేడు అవసరం" అని శ్రీ రహమత్‌అలీ అన్నారు

రాజ్యాంగ శాఖా మంత్రి శ్రీ కె ప్రభాకర్ రెడ్డి ఈ మహాసభలను పారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పూర్వంవలెనే ఇప్పుడు కూడా ఉర్దూభాషను ఆదరించి పోషిస్తూనుందని అన్నారు. జిల్లాకలెక్టర్ శ్రీ లక్ష్మారెడ్డికూడా ప్రసంగించారు

శ్రీమతి హందియా కిచనమ్ తొలుత సదస్సులకు స్వాగత మిచ్చారు

సుప్రసిద్ధ అభ్యుదయ రచయిత శ్రీ కాజా అహమద్ అబ్బాస్ ఈ మహాసభకు పంపిన సందేశంలో ఆధునికత ఎటువంటి దయినా సమకాలిక సమాజానికి, ప్రజలలో అధిక సంఖ్యాకులకు సంక్షేమానికి ఉపకరించేది మాత్రమే నిజమైన ఆధునిక సాహిత్యమని అన్నారు

'పెకర్' సాహిత్య మాస పత్రిక ఏర్పాటుగల వార్షికోత్సవం సందర్భంగా ఈ మహాసభలు ఏర్పాటు చేసారు.

## పంచాంగం

సోమవారం, ఏప్రిల్ 17

స్వస్తి శ్రీ బాంధవాన వికారి నామ సంవత్సర అధిక వైశాఖ శుక్ల దశమి ఉదయం గం. 11-42 నిం వరకు తదువరి పంచమి రోహిణి మధ్యాహ్నం గం 2-08 నిం.ల వరకు. తర్వాత మృగశిర వస్త్రం ఉదయం గం 6-55 నిం.ల నుండి గం. 8-19 నిం.ల వరకు

ఉదయము ఏకాంత వయత్నములకూ శుభముకాదు కొత్త వ్యాపారముల ప్రారంభములు, ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు, స్నేక్యులేషన్, కిడారంగ సంబంధ విషయములు, గృహవసతియందు మార్పులు శుభఫలితము నియ్యజాలవు

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాటక చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ గృహవసతియందు మార్పులకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్నేక్యులేషన్‌కూ, విహారంగ సభలకూ శుభము

వ్యాపారరంగం:- వెండి బంగారములు, సాకులు, పిఠ్ఠ యధాతథముగా నుండును నూనెలు. నూనెగింజలు ధరతగ్గును ప్రతి జనవరి ధర హెచ్చును.

# ప్రకాశం జిల్లా గ్రామం ఘర్షణలో ఒకరి మృతి: 10 మందికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

ప్రకాశం జిల్లా తురకపాలెం ప్రజలపై గత శుక్రవారం ధర్మవారి పాలెం రామారెడ్డిపాలెం వాస్తవ్యులు దాదాపు నూరు మందిదాడి చేయగా ఒకరుచనిపోయారు పది మంది గాయపడినారు.

ఈ ఘర్షణలో చనిపోయిన వ్యక్తిచంద్ర గిరి చినపల కటరెడ్డి కమ్యూనిస్టు సానుభూతిపరుడని తెలుస్తున్నది ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ గ్రామస్తుల మధ్య తగాదాలు వచ్చాయని ఈ ఘర్షణకు కారణం అదేనని తెలుస్తున్నది.

## గురుమూర్తి నగర్ యువజన సమాఖ్య

హైదరాబాద్, ఏప్రిల్ 16

సంజీవరెడ్డినగర్ సమీపానగల గురుమూర్తి నగర్ యువజన సమాఖ్యకార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు వి నాగేశ్వరరావు (అధ్యక్షుడు) ఎస్. నరసింహారెడ్డి (ఉపాధ్యక్షుడు) వి. కన్నయ్య (ప్రధాన కార్యదర్శి) నాగేందర్ (సంయుక్త కార్యదర్శి) రాజేశ్వర్ (కోశాధికారి) ఆనంద్ (అర్రనైజర్ శేషాచలం (సలహాదారు) జి కృష్ణారావు యస్ మధుసూదన్, వి కృష్ణాగౌడ్ మొగలేశ్, వెంకటరావు (సభ్యులు).

## ఎనకతల గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, ఏప్రిల్ 15

ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరానగల ఎనకతల గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు రాష్ట్ర మున్సిపల్ పాలనాశాఖమంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు

సమితి అధ్యక్షుడు శ్రీ కె ప్రభాకర రెడ్డి అధ్యక్షత వహించారు

జిల్లాకలెక్టరు శ్రీ లక్ష్మారెడ్డి తదితరులు ప్రసంగించారు సర్పంచు శ్రీ అద్విరెడి తొలుత అతిథులకు స్వాగతం చెప్పారు

ఉపసర్పంచు శ్రీ రామగౌడ్ వందన సమర్పణ చేసారు.

# బావుల ప్రత్యేకం పనికూడా ప్రభుత్వం చేపట్టాలి

## మంచిర్యాల సభలో ఇరిగేషన్ మంత్రికి విజ్ఞప్తి

మంచిర్యాల, ఏప్రిల్ 16

ఆదిలాబాద్ జిల్లానుండి ఎన్నికయిన శాసనసభ్యులకు ఇటీవల ఇక్కడ ఘన సన్మానం జరిగింది. ఈ సన్మానసభకు లఘు పరిశ్రమల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. ఇరిగేషన్ మంత్రి శ్రీ నర్సారెడ్డి, గిరిజనశాఖ మంత్రి శ్రీ లీలమరావు, పాంతీయసలహాసంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లుకూడా ఈ సన్మానితులలో ఉన్నారు

మార్కెట్ ప్రాంతంలో బహిరంగసభలో సన్మానం జరిగిన తరువాత మంచిర్యాల మునిసిపాలిటి పక్షాన పౌరసన్మానం జరిగింది. మునిసిపల్ చెయిర్మన్ శ్రీ అర్జున రావు సన్మానపత్రం సమర్పించారు జిల్లాకు సంబంధించిన సమస్యలను వివరించారు

మంచిరాల మునిసిపాలిటి మాజీ చెయిర్మన్ శ్రీ కె వి. రమణయ్య ప్రసంగిస్తూ బలహీన వరాల అభివృద్ధికి చేపట్ట కార్యక్రమాలు ఆచరణాత్మకంగా సమగ్రంగా ఉండాలని అన్నారు సోపలిజం సామాన్య మానవుని అనుభవంలోకి రావాలనీ ఇటువంటి కార్యక్రమాల పూర్తి వివరాలు రూపొందించి అమలు ప్రారంభించాలనీ అన్నారు

హరిజనులకు గిరిజనులకు ఇళ్ళు నిర్మించి పెట్టే బాధ్యతను ప్రభుత్వమే చేపట్టినట్టు బీదరైతులకు బావులు తవ్వించిపెట్టే కార్యక్రమాన్నికూడా ప్రభుత్వమే చేపట్టాలని దీనికై ప్రత్యేకంగా ఒక విభాగాన్నిగానీ, కార్పొరేషన్‌నుగానీ నెలకొల్పాలని శ్రీ కె వి రమణయ్య సూచించారు

పేదలకు భూములు ఇచ్చినంతమాత్రాన సరిపోదని ఇచ్చేరుణాలుకూడా సవ్యంగా ఉపయోగపడే అవకాశంలేదనీ బావుల తవ్వకానికైఇచ్చే రుణంవల్ల పూర్తి ప్రయోజనం లభించడం లేదనీ,నీటివనరులలో పెద్దవాటి బాధ్యతను ప్రభుత్వం స్వీకరించినట్టుబావులు తవ్వించిపెట్టే బాధ్యతనుకూడా ప్రభుత్వమే స్వీకరిస్తే లక్ష్యసాధన సుకరమవుతుందనీ. పదవి స్వీకరించిన తరువాత స్వల్పవ్యవధిలోనే మెనూరునుండి జిల్లాను సాధించడంలో కీలకపాత్ర వహించిన శ్రీనర్సారెడ్డి పంటబారు ఈ ప్రతిపాదనకు ఆచరణ రూపంకూడా సాధించి పెట్టుగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు

పోచంపాడు ప్రాజెక్టు ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు ఈ ప్రాజెక్టు నుండి వచ్చే జలాన్ని అనుభవించే అదృష్టం లేకుండా పోతున్నదనీ గోదావరి ఉత్తర కాలువను నిర్మిస్తే తప్ప ఆదిలాబాద్ ప్రజలు లాభపడలేరని ఆయన అన్నారు ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ మాధవ రెడ్డి ఈ అభిప్రాయాన్ని సమర్థించారు.



రక్షణనిధి క్రికెట్ పోటీ:

# 408 పరుగులు చేస్తే విక్టోరియస్ ఇండియా ఎలెవన్ గెలుపు

బొంబాయి, ఏప్రిల్ 16 (పిటిఐ)

జాతీయ రక్షణ నిధి కోసం ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీ మూడవరోజున నేడు "విక్టోరియస్ ఇండియా ఎలెవన్" జట్టు ఆట ముగిసే సమయానికి రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి వికెట్ నష్టం లేకుండా 52 పరుగులు చేసారు

"విక్టోరియస్ ఎలెవన్" జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 229 పరుగులు చేసారు

"రెస్ట్ ఆఫ్ ఇండియా" జట్టు 220 పరుగుల ఆధిక్యతలో ఉన్నప్పటికి "పాలో అన్" కోరకుండా మళ్ళీ బ్యాటింగ్ చేసారు "టి" విరామ సమయానికి రెండో సేపు ముందుగా రెండు వికెట నష్టంతో 187 పరుగులు చేసి, డిక్లేర్ చేసారు. (పార్కర్ 67 పరుగులు చేసాడు శర్మ బౌట్ కాకుండా 67 పరుగులు చేసాడు).

విక్టోరియస్ ఇండియా ఎలెవన్ జట్టు 386 నిమిషాల వ్యవధిలో 408 పరుగులు చేస్తే గెలుపు సాధించగలుగుతారు.

## ఫుట్‌బాల్ పోటీలో రైల్వే జట్టు ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ ప్రవేశం

బెంగుళూరు, ఏప్రిల్ 16 (పిటిఐ)

స్టాఫర్డ్ ఛాలెంజ్ కప్ ఫుట్‌బాల్ పోటీలలో సికింద్రాబాద్ దక్షిణ మధ్యరైల్వే జ

సెయింట్ ఆన్స్ బోధనాభ్యసన కళాశాల ఉత్సవాలలో ఉస్మానియా వైస్ చాన్సలర్ శ్రీ నూకల నరోత్తమరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

# హిందుస్తాన్ ఫొటో ఫిలిమ్స్ కంపెనీలో నేడు లాకౌట్ తొలగింపు

ఉదకమండలం, ఏప్రిల్ 16 (యు.ఎన్.ఐ. పి.టి.ఐ.)

హిందుస్తాన్ ఫొటో ఫిలిమ్స్ కంపెనీలో లాకౌట్‌ను రేపటినుండి తొలగిస్తారు

కార్మికులకు యాజమాన్యానికి మధ్య ఈ మేరకు నిన్న ఒక ఒప్పందం కుదిరింది

ఈ కంపెనీకి చెందిన ఇద్దరు కార్మికులు ఒక బహిరంగ సభలో మేనేజిమెంటుకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసారన్న ఆరోపణపై యాజమాన్యం వారిమీద క్రమశిక్షణ చర్య గైకొన్నది కార్మికులు దీనిపట్ల నిరసనగా పని మానివేత ఉద్యమం ప్రారంభించడంతో యాజమాన్యం ఈ నెల 7న లాకౌట్ ప్రకటించింది

నీలగిరి కలెక్టర్ శ్రీ జె శివకుమార్ సమక్షంలో నిన్న ఒప్పందం కుదరడంతో కార్మికులు సమ్మెను విరమించడానికి అంగీకరించారు

తాము చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటామని కార్మికులు బాగ్దాదం చేయడంతో వారిపై క్రమశిక్షణచర్యను అమలు జరపబోమని యాజమాన్యం ప్రకటించింది

కార్మికుల మిగతా కోర్కెలలో మూడింటిని కోయంబత్తూరు లేబర్ కమిషనర్ మధ్యవర్తిత్వానికి నివేదిస్తారు. మిగతా వాటిని పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుంటారు. కార్మికులకు ఏప్రిల్ 6, 15, 16వ తేదీలలో వేతనాలు చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించింది లాకౌట్ సమయానికి మాత్రం వేతనాలు చెల్లించరు

## ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య అభ్యర్థుల నమోదు

హైదరాబాద్ ఏప్రిల్ 16

ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్యములలో నాన్-క్వాలిఫైడ్ ప్రాక్టిషనర్ నమోదు కొరకు ఇండియన్ మెడిసిన్ బోర్డు దరఖాస్తులు స్వీకరించే ఆఖరుతేదీని పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని హైదరాబాదులోని ఇండియన్ మెడిసిన్ బోర్డు కార్యదర్శి తెలిపారు అందువల్ల ఈనెలలో జరుగవలసిన రిజిస్ట్రేషన్ పరీక్షలు వాయిదావేయడం జరిగింది ఈ పరీక్షలు వచ్చే జూన్‌నెల తరువాత జరుగుతాయి. దరఖాస్తులు పంపవలసిన ఆఖరు తేదీ మే 31. ఎట్టి పరిస్థితులలోకూడా ఈ గడువు పొడిగించడం జరగదు రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తులు పంపదలచిన అభ్యర్థులు ఈ విషయంలో ఇండియన్ మెడిసిన్ బోర్డువారు నిర్ణయించిన వరతులు నూతనవను తప్పకుండా అనుసరించవలసి వుంటుంది. ఇదివరకే సరియైన పద్ధతిలో దరఖాస్తులు పంపినవారు హైదరాబాదులోని ఇండియన్ మెడిసిన్ బోర్డు కార్యదర్శికి కొత్తగా దరఖాస్తులు పంపనవసరం లేదు.

## నాలుగు రోజులుగా ఇరాక్-ఇరాన్ సేనల మధ్య సంఘర్షణలు

బీరుట్ ఏప్రిల్ 14 (రాయిటర్ ఎ.పి.)

ఇరాక్-ఇరాన్ సైన్యాల మధ్య గత నాలుగు రోజులలోను సరిహద్దులలో తీవ్ర సంఘర్షణలు జరిగినట్లు బాగ్దాద్ రేడియో మొన్న రాత్రి ప్రకటించింది

ఇరానీ "దురాక్రమణదారుల"కు తమ సేనలు బారీ నష్టం కలిగించి, వారిలో అనేకమందిని హతమార్చినట్లు బాగ్దాద్ రేడియో పేర్కొన్నది.

బాగ్దాద్‌కు ఈశాన్యంగా ఉన్న ఖనాన్ ప్రాంతంలో తీవ్ర పోరాటం అనంతరం ఇరాన్ సేనలను వెనక్కు తరిమివేసినట్లు ఇరాక్ సైనికశాఖ విడుదల చేసిన ప్రకటన ద్వారా తెలిసింది

ఈ రెండు దేశాల సేనల మధ్య ఈ నెల 13న 14వగంటలనేపు 19సంఘర్షణలు జరిగినట్లు బాగ్దాద్ రేడియో తెలియజేసింది

ఇరాన్ సైనికదళాలు సరిహద్దులు దాటి ఇరాక్ పోలీసుస్టేషన్‌పై దాడి జరపడంతో ఈ సంఘర్షణలు పారంభమయ్యాయని ఈ రేడియో వెల్లడించింది.

ఇరాన్ సేనలు తమ దాడిలో టాంకులు మోర్టారులు ఉపయోగించినట్లు ఈ రేడియో పేర్కొన్నది

## గోపాల్ రావు ఎగ్బోటె యువన్యాయవాదుల సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 16

రాష్ట్ర హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎగ్బోటె ఇటీవల హైకోర్టు ఆవరణలో యువకులైన అడ్వొకేట్లతనకు జరిపిన సన్మాన సందర్భంగా మాట్లాడుతూ న్యాయము చిత్తశుద్ధి పట్టుదలతో తమ న్యాయవాదవృత్తిని కొనసాగించాలనిఉద్బోధించారు

న్యాయవాదవృత్తిలో ఉంటూ తాము ఏవిధంగా ఉన్నతస్థాయికి చేరుకున్నదీ ప్రధానన్యాయమూర్తి న్యాయవాదివృత్తిలో ఉన్న యువకులకు వివరించారు. జిల్లా మున్సిఫ్ పదవులకు త్వరలో భర్తీచేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు జూనియర్ న్యాయవాదులు తమ స్థాయిని పెంపొందించుకోవడానికి ఒక సంఘం ఏర్పాటు చేసుకోవలసినదిగా సూచించారు. వారికి తమ సహాయ సానుభూతిఎల్లప్పుడు ఉంటుందని హామీఇచ్చారు

## హోంశాఖ మంత్రి పర్యటన

హోంశాఖ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు. ఏప్రిల్ 20న హైదరాబాదు నుండి విమానంలో విశాఖపట్నం వెళ్లారు. ఆ తర్వాత సాలూరు, బొబ్బిలి వెళ్లారు మరుసటిరోజు శ్రీకాకుళం వెళ్లారు ఏప్రిల్ 22 నుండి 24వ తేదీ వరకు శ్రీకాకుళంజిల్లాలో పర్యటిస్తారు ఏప్రిల్ 25న రాజధానికి తిరిగి వస్తారు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

JACOGLASS
కు
ఫ్రెఫ్రిగాస్ లామినేట్స్
ఎపోక్సి పాలిస్టర్, ఫినోలిక్
మరియు
ఫ్రెఫ్రిగాస్ మౌల్డింగ్
భాగాలు
ఎపోక్సి, పాలీస్టర్, ఫినోలిక్‌తో
సంప్రదించండి.
ఝవేరి తానావాలా
ప్రైవేట్ లిమిటెడ్
47, టామరిండ్ లేన్,
ఫోర్ట్ బాంబే-1.
(Jaso...)

## రేషన్ కార్డుల పంపిణీ అక్రమాలను గురించి గుమాస్తాల ఫిర్యాదు

సికింద్రాబాద్ ఏప్రిల్ 16

సికింద్రాబాద్‌లో రేషన్‌కార్డుల పంపిణీలో అక్రమాలను గురించి గుమాస్తాల సంఘ కార్యదర్శి శ్రీ నలివెల వెంకటేశం ఫిర్యాదు చేసారు:

సికింద్రాబాద్‌లో వివిధ బజారులలోదుకాణాలలో పనిచేసే గుమాస్తాలకు బియ్యం, చక్కెర గుర్తింపు కార్డులు లభించక బాధపడుతున్నారు

దరఖాస్తుఫారములకు 25 పైసల తీసుకొని కొందరు ఇదే ఆదనుగా అక్రమ వ్యాపారం చేస్తున్నారు. పైసలు లేనిచో ఫారము దొరకదము కష్టం

స్థానిక మున్సిపాలటీ ఆఫీసుకు లోపల తరబడి తిరిగినను గుర్తింపు కార్డులు లభించని ఎందరో గుమాస్తాలున్నారు.

ఏకొందరికో దొరికినను ఈ కార్డులుతీసుకు దగ్గరగాఉన్న రేషన్ దుకాణమునకువెళ్లగా వారు తమ దుకాణములందు అవకాశము లేదనీ కార్డులు భర్తయైనవని చెప్పుచున్నారు

ఇతర దుకాణాలకు వెళ్లికార్డు రిజిస్టరు చేయించినను వారంరోజులు రేషన్‌దుకాణముయొక్క చుట్టు తిరిగినను సాకులేదనే సాకుతో పనులు ఇవ్వడంలేదు

ఈ విధంగా గుమాస్తాలు కొలువుమాను కొని తిండి గింజలసంపాదనకై బాధలు పడవలసివచ్చుచున్నది

కావున ప్రభుత్వాధికారులు యిటీవలి నక్రమంగా గుర్తింపు కార్డులు అందజేసి దుకాణాలలో సమయమునకు సరుకులు లభించేటట్లు తగుచర్యలు తీసుకోవాలని సికిందరాబాద్ గుమాస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేశం విజ్ఞప్తి చేసారు.

## మే నెల 15వ తేదీన పాథమికోపాధ్యాయ మహాసభలు

విజయవాడ, ఏప్రిల్ 16

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతిక్రమతోత్సవాలు విజయవంతంగా జరపడానికి ఫెడరేషన్ సన్నాహాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు శ్రీ కాటగడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పడింది ఇందులో విజయవాడ, గుంటూరు జిల్లాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ ఆహ్వాన సంఘంలో సభ్యులుగా వున్నారు ఈ క్రమతోత్సవాలు మే 15, 16, 17, 18 తేదీలలో విజయవాడవద్ద మాంటెసోరి పాఠశాలయి అవరణలో జరుగుతాయి రాష్ట్ర ఫెడరేషన్ కార్యవర్గం సమావేశం నేడు యిక్కడ ఫెడరేషన్ కార్యాలయంలో ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీయం బాలకృష్ణమ్మ అధ్యక్షతన జరిగింది ప్రధానకార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య మహాసభలఏర్పాట్లను గురించి వివరించారు

మహాసభలకు యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు శ్రీ డి ఎస్ కొఠారి ముఖ్యమంత్రి శ్రీ వి వి నరసింహారావు ఆరోగ్యమంత్రి శ్రీ ఎ భగవంతరావు విద్యాశాఖమంత్రి శ్రీభట్టం శ్రీరామమూర్తి, పంచాయతీరాజ్‌శాఖమంత్రి శ్రీటి హయగ్రీవాచారి మున్సిపల్ వ్యవహారాలశాఖమంత్రి శ్రీయం మాణిక్‌రావు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీఎన్ పీటీ అఖిల భారత సెకండరీ టీచర్స్ ఫెడరేషన్‌నాయకులు శ్రీసత్యనారాయణ: కాలేజి విద్యాశాఖడైరెక్టరు శ్రీఎం రాజగోపాల్, రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీరామచంద్రన్‌లను ఆహ్వానించారు.

## విద్యాశాఖ కార్యదర్శి వికారాబాద్ కేంద్ర గ్రంథాలయం సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, ఏప్రిల్ 16

హైదరాబాద్ జిల్లా వికారాబాద్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్. రామమూర్తి సందర్శించారు. జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎమ్ బోజ్‌రెడ్డి ప్రభృతులు వెంట ఉన్నారు. జిల్లా గ్రంథాలయాధికారి శ్రీ ఇక్బాల్ ముజవర్ అహమ్మద్ స్వాగతం చెప్పారు

జిల్లా గ్రంథాలయాధికారి జిల్లా గ్రంథాలయంలోని వివిధ శాఖలను విద్యాశాఖ కార్యదర్శి ప్రభృతులకు తిరిగి చూపించారు

జిల్లాలోని గ్రంథాలయోద్యమానికి తమ సంపూర్ణ సహకారం అందచేయగలమని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

# తెగుళ్లనుండి పంటల రక్షణకు విస్తృతంగా రైతులకు శిక్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 16

రాజేంద్రనగర్‌లో కేంద్రమొక్కల రక్షణ శిక్షణా సంస్థ వార్షికోత్సవానికి ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఎం ఆర్ పాయి అధ్యక్షత వహించారు పంటలకు తగుల రోగాలు మున్నగువాటివల్ల నష్టము కలిగినట్లయితే వ్యవసాయోత్పత్తి ఎంత వృద్ధి చేసినా అది నిష్ప్రయోజనమవుతున్నదని మొక్కల రక్షణ విషయంలో బాగా శ్రద్ధ వహించాలని చెప్పారు ఈ సంస్థలో శిక్షణపొందిన అభ్యర్థులు యిక్కడ సంపాదించిన విజ్ఞానాన్ని వ్యవసాయ క్షేత్రాలలో ఉపయోగించి అధునిక క్రిమిహారక మందులు, పరికరములను సక్రమంగా ఉపయోగించాలని ఉద్బోధించారు క్రిమిహారక మందులను సరియైన పద్ధతిలో ఉపయోగించినట్లయితే అది ప్రమాదకారిగాకాక విమానాల ద్వారా మందులు చెదజల్లటంవలన కలిగే పరిణామాలను గురించి వివరముగా పరిశీలన జరిపాలి స్ప్రేయింగ్ మిషన్‌లు డస్టింగ్ మిషన్‌లు నడిపే వ్యక్తులఆరోగ్యవిషయమై కూడా పరిశీలన జరపడం చాలా ముఖ్యం అని ఆయన చెప్పారు.

ఈశిక్షణ సంస్థ అధిపతి డాక్టర్ కె కె నీరులా అతిథులకు స్వాగతం చెబుతూ పంటలకు వచ్చే తెగుళ్ల రోగాలవల్ల దేశానికి సాలీనా రూ. 15 వేల కోట్ల నష్టము కలుగుతున్నట్లు అంచనా వేయబడినదని చెప్పారు ఉత్పత్తిని అధికం చేసే విషయంలో మొక్కల రక్షణ కార్యక్రమం కీలకపాత్ర వహిస్తున్నదని ఆయనచెప్పారు.

డాక్టర్ నీరులా యింకా యిలాఅన్నారు ఈసంస్థ మొక్కల రక్షణ కార్యక్రమం విషయంలో 16 శిక్షణతరగతులు ఏర్పాటు చేసింది శిక్షణ కాలం 3 నెలలు వుంటుంది వివిధ రాష్ట్రాల నుంచి కేంద్ర పాలిత ప్రాంతాలనుంచి యింతవరకు మొత్తం 668 మంది మొక్కల రక్షణ అధికారులకు శిక్షణ యివ్వడం జరిగింది శిక్షణపొందిన వారిలో 18 మంది విదేశ అభ్యర్థులుకూడా వున్నారు చతుర్థ వర్షణాళిక క్రింద రెండు వందల మందికి శిక్షణ యివ్వాలని నిర్ణయించారు. ఈసంస్థ ఈ లక్ష్యాన్ని సాధిస్తుంది. యింకా రెండేళ్ళ లోపల మొత్తం 800 మందికి వివిధ విభాగాలలో మొక్కల రక్షణ విషయంలో శిక్షణగరపడం జరిగి తుందని ఆయన చెప్పారు

ఈ సంస్థ పరిశోధన విషయమై కూడా తగిన శ్రద్ధవహిస్తున్నది అనేక రంగాలలో ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగింది అంతర్జాతీయ సహకారంతో ఈ సంస్థ కార్యకలాపాలు విస్తరం చేయడానికి కృషి జరుగుతున్నది ఆగ్నేయ ఆసియా పసిఫిక్ ప్రాంతములో దీనిని అంతర్జాతీయ శిక్షణ పరిశోధన సంస్థగా అభివృద్ధిపరిచే దృష్టితో యు యస్ ఎఫ్ ప్రాజెక్టు కింద ఎనిమిదిలక్షల డాలర్ల ఖర్చుతో ప్రత్యేక యంత్రపరికరాలు సమకూర్చడానికి కూడా ఈ సంస్థ కృషిచేస్తున్నది.

## కామారెడ్డి ఉపాధ్యాయ సంఘం

కామారెడ్డి, ఏప్రిల్ 16

కామారెడ్డి పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు గంజువరక సంఘము ధర్మశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కృపాదానం అధ్యక్షతన జరిగింది ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీ వి. నారాయణరెడి (అధ్యక్షుడు)
శ్రీ నర్సింహారెడి శ్రీ విశ్వనాథం (ఉపాధ్యక్షులు) శ్రీ తులసీదాస్ (కార్యదర్శి) శ్రీ హనుమదేవరావు (సహాయ కార్యదర్శి) శ్రీ జి. నారాయణ (ఆర్థిక కార్యదర్శి) శ్రీ సత్యనారాయణ శ్రీ వి అచ్యుత దాస్ (సలహాదారులు)

## కరీంనగర్ జిలా హెల్త్ ఇన్స్పెక్టర్ల సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, ఏప్రిల్ 16

కరీంనగర్ జిల్లా హెల్త్ ఇన్స్పెక్టర్ల సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు జి. వీరస్వామి (అధ్యక్షుడు) ఎం. ఎ అలీ (ఉపాధ్యక్షుడు) మహమ్మద్ అమీనుల్లాఖాన్ (కార్యదర్శి) వి బాలకిషయ్య (సంయుక్త కార్యదర్శి) సి రాజారెడ్డి (కోశాధికారి)




జ్యోతి ఆయిల్ బ్రేక్ స్టార్టరు

జ్యోతి ఆయిల్ ఇమ్మర్స్డ్ స్టార్టరు

ఇతర రకాల పెట్రోలు మంచి మోటారును కాని, దానిని రక్షించటానికి ఒక కుంచి స్టార్టరు కావలసిన వెనుకటియంత్రం వలెనైన పనికాదు. రోజుకుండలా విద్యుత్శక్తి సరఫరాలో హెచ్చు తగ్గులు ఎక్కువ. వాతావరణం దుమ్ముతో నిండి వుండుంది. ఆ పరిస్థితులలో ఆకర స్టార్టర్లు సరిగ్గా పని చేయ్యలేవు. జ్యోతి స్టార్టరు ఒత్తిడి నరియైనది. సింగిల్ ఫేజింగ్, ఓవర్ లోడ్‌లో ఓర్పైన మెదడైన వాలుకుండి మోటారును రక్షిస్తుంది. మీరు ఇన్నుంది కలుగజేయక ఏ విధమైన హాని రానివ్వదు.
జ్యోతి స్టార్టరు అంటే మీ మోటారుకు తత్తమమైన కాపరిదారు.
జ్యోతి
జ్యోతి లిమిటెడ్, బరోడా
quality is our creed
everest/2187/JYOTI
బ్రాంచి: 69-సి రాష్ట్రపతిరోడ్: టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట, సికిందరాబాద్-3 ఫోన్: 74605




ముగ్గురు మహిళలు. మూడు పూర్తిగా వేరైన అవసరములు. కనుక మూడు వేరైన ఉతికే పొడర్లు కావాలా?
"అబ్బే అవసరము లేదు." అంటారు మా పరిశోధనా సాంకేతిక నిపుణులు. "ఆ మూడు అవసరములను ఒకే ఉతుకు పొడరు ద్వారా తీరుద్దాము."
దాని ఫలితము:
క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్
* క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పొడరు—దుస్తులను అతి తెల్లగా ఉతుకుటకు మేలు రకపు పదార్థము.
* క్రొత్త డెట్ బట్టలను అదనముగా శుభ్రపరచే శక్తి గలది. అంటివున్న పట్టిని కూడ వదలించి, రంగు బట్టలను ప్రకాశవంతముగా చేస్తుంది.
* క్రొత్త డెట్ యిచ్చే సమృద్ధియైన నురుగులో ఒక ప్రత్యేకమైన మృదువుగా చేయు పదార్థముంది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది మరియు చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!
క్రొత్త పైజులు: డెట్ 200, 400, 600, 800, 1000
NEW! TRIPLE ACTION
white det
WASHES WHITEST

# సత్వరమేమతోన్మాద సంస్థల నిషేధం

## సోషలిస్టు కార్యాచరణ ఫోరమ్ కన్వీనర్ ఎస్. రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

ఆర్ ఎస్ ఎస్, ఇతరసంఘాలతోసహా మతోన్మాద సంస్థల నన్నింటిని నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు కార్యాచరణ ఫోరమ్ విజ్ఞప్తిచేసింది

బలమైన శక్తిగా రూపొందిన ఆర్ ఎస్ ఎస్ దేశంలో అనేక హింసాపరాయణ సాగిస్తున్నదని ఫోరమ్ కన్వీనర్ శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి వ్యతిరేకరులతో అన్నారు. ఆర్ ఎస్ ఎస్ నకు ఇ ప్రభుత్వ కార్యాలయాలలోకి ప్రవేశించారని శాంతి భద్రతల నిర్వహణయంత్రాంగంలో కూడా వీరి సంఖ్య జాగాఉన్నదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు

కళాశాలలోను, విశ్వవిద్యాలయాలలోను, ఆర్ ఎస్ ఎస్. అనుబంధ సంస్థ అయిన అఖిలభారత విద్యార్థి పరిషత్ కార్యకలాపాలను అయన పర్యవేక్షించారు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఇందుకు ఉదహరణంగా తీసుకోవచ్చునని ఆ యన అన్నారు.

విశ్వవిద్యాలయాల అవరణలలో "శాఖలను" యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిషేధించినప్పటికీ ఆర్ ఎస్ ఎస్ "శాఖల" సమావేశాలను ప్రచారసభలను నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు

ఆర్. ఎస్ ఎస్.కు చెందిన విద్యార్థులు మాజీ విద్యార్థులు విద్యార్థియేతరులు విశ్వవిద్యాలయ ఆవరణలోని హాస్టళ్లలోదేరి శిక్షణ నిస్తున్నారని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయ స్వయపరిపాలనకోసం జరిగిన ఆందోళన. తెలంగాణా ఆందోళనవల్ల యువజన కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ సభ్యులలోబాగా చీలికలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఆర్. ఎస్. ఎస్. దీనిని ఉపయోగించుకుని తన కార్యకలాపాలను ఉధృతం చేసినదని ఆయన తెలిపారు.

"రెడ్డి హాస్టల్," "వైశ్యహాస్టల్" మొదలగు కులాల పేర్లతో ఉన్న హాస్టళ్లను సెక్యులర్ ప్రభుత్వం ఎలా సహించగలదో బాగు అర్థంకావడంలేదు." ప్రభుత్వం ఇటువంటి కుల సంబంధమైన హాస్టళ్లను స్వాధీనం చేసుకుని అక్కడ పరిస్థితిని మెరుగు పరచాలి అని ఆయన అన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్‌వాదులుకూడా విమర్శలకు అతీతంగా లేరని ఆయన అంగీకరించారు "ఏదోఒక రకం మతోన్మాద శక్తులతో కలిసిన పరోక్షంగానైనా సంబంధాలు గలవారు మాలో ఉన్నారు" అని ఆయన పేర్కొన్నారు

"ప్రభుత్వరంగంలోని సంస్థలకు కూడా మతసంబంధమైన పూజలతో ప్రారంభోత్సవాలు జరుగుతున్నపుడు సెక్యులరిజం గురించి మాట్లాడటంలో అర్థం ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు.

మతోన్మాదశక్తులకార్యకలాపాలువారితో మిలాఖత్ అయినవారు ప్రభుత్వ పోలీసు యంత్రాంగాలలో వారి పాత్ర గురించి నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు

యువజన కాంగ్రెస్ కార్యకర్త కార్తీరెడ్డి హత్యపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరిపించాలని కూడా ఆయన అభ్యర్థించారు.

## డాక్టర్ హానిమన్ జన్మదినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 16

హోమియో వైద్య సిద్ధాంతాన్ని కనుగొన్న డాక్టర్ హానిమన్ జన్మదినోత్సవ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసినసమావేశానికి శ్రీ రామచందర్ సింగ్ అధ్యక్షత వహించారు.

హోమియోపతి వైద్య ప్రాముఖ్యాన్ని ఆస్ట్రేలియా రేడియో ఇంజనీర్ శ్రీ ఎ ఎస్ శాస్త్రి వివరించారు

సమావేశం తర్వాత సుభాష్‌నగర్‌కు చెందిన సాంస్కృతిక సంఘంవారు సంగీత కార్యక్రమం నిర్వహించారు

## తాండూర్ సమితి ఉపాధ్యాయ సంఘం

తాండూర్, ఏప్రిల్ 16

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. తాండూర్ సమితి శాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల వికుత్వ జూనియర్ కళాశాలలో జరగింది ఈ కిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ కె రాములు (వీరశెట్టిపల్లి) ఉపాధ్యక్షుడు: శ్రీ దామయ్య (అల్కూరు) కార్యదర్శి: శ్రీ వరమేశ్వర్ (బెంగోలి), సంయుక్త కార్యదర్శి: శ్రీ పసీయుద్దీన్ (కర్నకోట్, ఆర్థిక కార్యదర్శి: శ్రీ శ్రీనాథ్‌రావు (మంచాలూర్)

ఆర్థిక కమిటి సభ్యుడు: శ్రీ అమభోజి (ఇందోర్)

## మోటార్ సైకిల్‌పై ఇద్దరు యువకుల ప్రపంచ యాత్ర

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16

మోటారుసైకిల్‌పై 17 దేశాల పర్యటనకు మద్రాస్‌నుండి బయలుదేరిన ఇద్దరు యువకులు ఈనెల 14న ఇక్కడికి వచ్చారు.

కె.ఎం నారాయణన్

22సంవత్సరాల శ్రీ ఆర్థర్ పాయిన్. 28 సంవత్సరాల శ్రీకె ఎం నారాయణన్ ఈ వెల 18నమద్రాసినుండి బయలుదేరారు పశ్చిమ జర్మనీ బిటన్, ఫ్రాన్సు ఇటలీతోసహా పెక్కు యూరోపియన్ దేశాలలో వారు పర్యటిస్తారు



ఆర్థర్ పాయిన్

అనుకోవం గడించడానికే తాము ఈ పర్యటనకు సిద్ధపడ్డట్టు వారు చెప్పారు

వారు రోజుకు నగటున రెండు వందల మైళ్ళు ప్రయాణం చేస్తున్నారు

నగరంలో యూథోమ్‌సంస్థ వారికి బెడ్డింగ్‌ను సహకరించినది

## సరిహద్దు వివాదంపై నాయక్‌తో చర్చలకు ఉర్స్ సంసిద్ధత

బెంగుళూరు, ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

మైసూరు- మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పరిష్కారంచేసుకోవడానికి కేంద్రం కోరితే సట్టయితే తాము మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్‌ను కలుసుకోవడానికి సిద్ధమేనని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ అన్నారు.

ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనివచ్చిన శ్రీ ఉర్స్ పత్రికా విలేకరులతో మాటాడుతూ సరిహద్దు వివాదం త్వరలో పరిష్కారం కావాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పట్టుదలతో ఉన్నారని చెప్పారు

# హైదరాబాద్ జిల్లాలో మంచినీటి బావుల సంఖ్యకానికి 80వేలు

హైదరాబాద్ ఏప్రిల్ 16

హైదరాబాద్ జిలావరిపట్ల స్థాయిసంఘ సమావేశం ఇటీవల జరిగింది

మనసురాబాద్‌లో మంచి నీటి సరఫరా పథకానికి 80వేల రూపాయలు మంజూరు చేసారు ఇ జిల్లాపంచాయతీ సమితి, గ్రామాలలో మంచినీటి బావుల తవ్వకానికి 80 వేల రూపాయలు మంజూరు చేసారు

1971 - 72 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లాకు చెందిన హరిజన విద్యార్థులకు 12 లక్షల పదివేలు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు లక్ష రూపాయలమేర స్కాలర్‌షిప్పులను అందజేసినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ టి లక్ష్మారెడ్డి తెలిపారు

జిలాలోని 16 పట్టణ హాస్టళ్లలోని 1900 హరిజన విద్యార్థులపై 12 లక్షల 29 వేలు 10 నర్సిరెడ్డ్ హాస్టళ్లలోని 646 వెనుకబడిన వర్గాల విద్యార్థులపై లక్ష 52 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు

గ్రామీణ నీటి సరఫరా పథకాల కింద చేపట్టిన 1031 కార్యక్రమాలలో నాలుగు లక్షల 15వేలరూపాయల వ్యయంతో 168కార్యక్రమాలుపూర్తయినాయని జిలా కలెక్టర్ తెలిపారు 232 చిన్నతరహా నీటి పారుదల పథకాలలో 1 40 536 రూపాయల వ్యయంతో 58 పథకాలు పూర్తి అయినాయని ఆయన అన్నారు 134రోడు నిర్మాణం కార్యక్రమాలలో 9 లక్షల 16 వేల రూపాయల వ్యయంతో 46 రోడు నిర్మాణ కార్యక్రమాలు పూర్తిఅయినాయని శ్రీ లక్ష్మారెడ్డి వివరించారు

జిల్లాలో రోడ్ల నిర్మాణానికై మరో 4 లక్షల 85 వేల రూపాయలు మంజూరు చేసారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ వీర మల్లప్ప శ్రీయుతులు ఎస్ వెంకటరామారెడ్డి, వి.వి కృష్ణారావు, ఎన్ అనంతరెడ్డి, ఎం. రామరెడ్డ వి నరసింహారెడ్డి, కె జగన్‌మోహన్ రెడ్డి, కె లాల్‌రెడ్డి కె వీరారెడ్డి, తదితరులు సమావేశానికి హాజరయ్యారు

## అమెరికాలో విడాకులు పెరుగుదల

వాషింగ్టన్ ఏప్రిల్ 16 (రాయిటర్)

అమెరికాలో విడాకుల సంఖ్య 1960 తరువాత 80శాతం పెరిగింది అమెరికా జనాభా లెక్కల సేకరణ కార్యాలయం ఈ వివరాలు తెలియజేసింది

ఇదే కాలంలో పునర్వివాహాల సంఖ్య 40శాతం పెరిగినట్టు కూడా ఈలెక్కల వల్ల తెలిసింది

వనుతం 27-32 సంవత్సరాల మధ్య వయసుగల స్త్రీలలో 29 శాతం మంది వివాహాల విడాకులతో అంతమవుతాయని అందులో పేర్కొన్నారు. వీటలో 20 శాతం స్త్రీలు పునర్వివాహం చేసుకుని తిరిగి విడాకులిస్తారు

1960-62 మధ్య విడాకులు ఏటా 4 లక్షలకు చేరగా ఉన్నాయి ఈ సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చి 1969-71 మధ్య నాటికి ఏటా 7 లక్షలకు కొదిగా ఎక్కువగా చేరుకున్నది 1971లో ఈ సంఖ్య 7,68000 ఉన్నది.

1960-62లో విడాకుల అనంతరం పునర్వివాహాల సంఖ్య సరాసరిన 2,87 000 ఉన్నది. 1969-71లో ఈ సంఖ్య సరాసరిన 5,28,000 ఉన్నది.

## బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య త్వరలో నదీ రవాణా సర్వీసులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌ల మధ్య అస్సాం రాష్ట్రం ద్వారా నదీ రవాణా సర్వీసులు త్వరలోనే ప్రారంభ మవుతాయని ఇక్కడ జరిగిన నౌకాయానం, రవాణా మంత్రిత్వ శాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల సలహా సంప్రదింపుల సంఘం సమావేశంలో ఈశాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ప్రకటించారు. ఈ విషయంలో భారత, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు చేసే ఏర్పాటు గురించిన ఒప్పందంపై త్వరలోనే ఉభయ ప్రభుత్వాలు సంతకాలు చేస్తాయని కూడా శ్రీ రాజ్‌బహదూర్ వెల్లడి చేశారు

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐన లోతట్టు ప్రాంతాల నదీ రవాణా సంస్థ గత కొద్ది కాలాలుగా అస్సాం, బంగ్లాదేశ్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మధ్య నిర్వాసితులను అత్యవసర సరకులనూ చేరవేసేందుకు పడవలు నడుపుతున్నదని కేంద్ర మంత్రి చెప్పారు.

## భారత-బర్మా సరిహద్దు ఒప్పందంపై నాగాలాండ్ ప్రభుత్వం అసంతృప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (పి టి.ఐ)

భారత బర్మా దేశాలమధ్య సరిహద్దు గురించినకు సంబంధించిన ఒప్పందంపై కేంద్ర వర్గాలకు నాగాలాండ్ తన అసంతృప్తిని తెలియచేసినది.

రెండు దేశాలమధ్య 1967లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించినరిహద్దును గురించే పనిని పూర్తి చేస్తున్నారు

నాగాలాండ్ ప్రభుత్వపు ట్యూన్‌సాంగ్ వ్యవహారాలు,ఎక్సైజు శాఖ మంత్రి చింగ్‌లాంగ్ కోన్యాక్ భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి టి. ఎన్. కౌల్‌ను గత శుక్రవారం కలుసుకొని ఈ సంబంధంగా తమ ప్రభుత్వం అభిప్రాయాన్ని తెలియచేశారు

ఈ ఒప్పందం కింద నాగ జాతివారు నివసించే సరిహద్దులోని ఏడు గ్రామాలపై ప్రభావం పడుతుంది వానిని బర్మాలో చేర్చవలసి ఉంటుంది ఆ గ్రామాలలోని నాగ జాతీయుల సంఖ్య రెండు నుండి మూడు లక్షల లోపు ఉంటుంది

## మంచిర్యాలలోనర్సారెడ్డి ప్రభృతులకు సన్మానం

మంచిర్యాల, ఏప్రిల్ 16

అదిలాబాద్ జిలా నుండి రాష్ట్ర విధాన సభకు ఎన్నికైన శ్రీయుతులు వి నర్సారెడ్డి (భారీనీటిపారుదలశాఖ మంత్రి) కె.భీమరావు (గిరిజన సంక్షేమశాఖమంత్రి) కె రాజమల్లు (తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు) జె. వి. నర్సింగరావు (మాజీ ఉపముఖ్యమంత్రి) కె వి కేశవులు, గడ్డన్న మనూర్ అహమద్ ఖుర్షీద్ ప్రభృతులకు ఇటీవల ఇక్కడ సన్మానం జరిగింది

రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ సి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి. నరసింహారెడ్డి సన్మానితులను సభకు పరిచయంచేసారు. శ్రీయుతులు కె వి రమణయ్య, హనుమంతరావు నీరాగౌడ్ తదితరులు వసంగించారు,

శ్రీ మోటూరి బాలాయణ వందన సమర్పణ చేసారు.

అదేరోజున ఇక్కడ జరిగిన జిల్లా పరిషత్తు సమావేశానికి శ్రీ నర్సారెడ్డి శ్రీ కె భీమరావు జిల్లాకలెక్టర్ శ్రీ జియాఉద్దీన్ హాజరయ్యారు. శ్రీ జి. నరసింహారెడ్డిఅధ్యక్షత వహించారు.

## తిమింగలాల సంభాషణ

మాస్కో, ఏప్రిల్ 16

వనిషిక్ సముద్రశాస్త్ర పత్స్య సంవర్ధన పరిశోధకసంస్థ అతి సున్నితమైన పరికరాలు ఉపయోగించి జరిపిన పరిశోధనలో తిమింగలాలు వివిధ రకాల శబ్దాలను చేస్తూ వుంటాయని తెలిసినది. ఈ తిమింగలాలు ఒకదానితో మరొకటి సంభాషించడానికి సెకనుకు 60 వరకూ టక్కు టక్కు శబ్దాలను ఉపయోగిస్తాయి ఇంకో తమాషా ఏమిటంటే ఒక తిమింగలం చేసే శబ్దానికి మరో తిమింగలం చేసే శబ్దానికి తేడా వుంటుంది

సముద్రంలో దారి తెలుసుకోడానికి తిమింగలాలు విభిన్న శబ్దాలను ఉపయోగించుకుంటూ వుండవచ్చు ఆహారం ఎక్కడ వుందో తీరం ఎంత దూరంలో వుందో సముద్రపు లోతు ఎంతో మొదలైన సమాచారాన్ని అవి ఒకదానితోకటి తెల్పుకుంటూ వుంటాయి.

## రాజీనామాను దారితీసిన పౌరరక్షల హరం

ఇందోర్ ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

ఇందోర్ విశ్వవిద్యాలయం విద్యార్థులలోని ఒక వరంవారు చాలాఅమర్యాదకరంగా ప్రవరించి తిమమీదలో పౌరరక్షల దండను వేసినందుకు ఇందోర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జ ఎస్ లాండన్ తమ పదవికి రాజీనామా ఇచ్చారు

ఈసంఘటనను గురించి విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ కె ఎల్ జోషితో చాకలు చేయగా తమకు ఏమీ తెలియదని లాండన్ రాజీనామా ఉదంతం కూడా తెలియదని తెలిపారు

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించుతున్నందున, విద్యార్థులు ఆయనపట్ల ఆవిధంగా ప్రవర్తించవలసి వచ్చినదని సానిక క్రిశ్చియన్ కళాశాల విద్యార్థినాయకుడు పురుషోత్తం జోషి తెలిపారు

# లొంగిపోయినబందిపోట్ల కుటుంబాల రక్షణకు ముఖ్యమంత్రి సేధీహామీ

## చంబల్ లోయను అభివృద్ధి పరచాలని సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 16 యు ఎన్ ఐ,

తమ తుపాకులు అప్పచెప్పి పశ్చాత్తాపంతో లొంగిపోతున్న దస్యులు లోయ బందిపోట్ల మామూలుగా దక్షిణ ప్రకారం తీసుకోవలసిన చర్యలను పరుత్వం తీసుకోగలదని నిన్న లొంగిపోయిన 65 మంది కాకా మరి 100 మంది లొంగిపోనున్నారని పశ్చిమ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సేధీ తెలిపారు

లొంగిపోయిన బందిపోటుదొంగలను కాపాడడానికి సత్యం శాయశక్తులా కృషి చేయగలదని అయన అన్నారు

బందిపోటు లొంగిపోవడంలో ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరచి అందరికీ లాభదాయకమైన వృత్తి ఉపాధులు కల్పించవలసిన బాధ్యత పత్యత్వంపైన పడిందని ఆ ప్రాంతం కార్మికులకు కొంచెం ఎక్కువగానే పాధాన్యం ఇవ్వవలసిఉంటుందనిఅయన అన్నారు

చంబల్ లోయను వ్యవసాయ యోగ్యం చేయడానికి 10కోటు వ్యయంతాగల ఆదేశ పథకం అమలుపరచవలసి ఉంటుందని ప్రస్తుతానికి చిన్నచిన్న లోయలను బాగు చేయవచ్చునని, తాలాలుతుగాఉన్నవివదలి వేయవలసి ఉంటుందని అయన అన్నారు

ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ పరుత్వాలు కూడా ఎక్కువ మొత్తాలు ఇదుకుపనియోగించాలని అయన కోరారు

చంబల్ లోయ ప్రాంతంలో 460మంది 450 మందిదాకా బందిపోట్లున్నారనిఅయన అన్నారు

బందిపోట లొంగుబాటు సాధించిన ఖ్యాతి శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు చెందుతుందని: 1960లో లొంగిపోయిఇప్పుడు మామూలు జీవితం గడుపుతున్న శ్రీ తహశీల్దార్ సింగ్ లొంగుబాటుకు చాలా కృషి చేసారని తిక్కసలంపోట్లనుకూడా లొంగిపోవడానికి ప్రోత్సహించుతున్నారని శ్రీ తహశీల్దార్ సింగ్ చెప్పినట్టు శ్రీ సేధీ తెలిపారు.

## ఉప్పల్ పథకంనీరు విడుదల గడువు పొడిగింపునకై విజ్ఞప్తి

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు స్థాయిసంఘ తీర్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్ ఏప్రిల్ 16

ఉప్పల్ మళ్ళింపు పథకంనుండి నీరు విడుదలకు నిర్ణయించిన ఆఖరు గడువును పొడగించాలని కోరుతూ ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన మహబూబ్‌నగర్‌జిల్లా పరిషత్తు సాయి సంఘ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు నీరు విడుదలకు లోగడ నిర్ణయించిన ఆఖరు గడువును ఈనెల 30కి బదులు వచ్చేనెల 10 వరకు పొడిగించాలని తీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు:

జిలాకలెక్టర్ శ్రీ ఆనందిలాసయిద్ అధ్యక్షత వహించారు

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె కె రెడ్డి మహబూబ్‌నగర్, షాద్‌నగర్, కల్వకుర్తి మజ్దూర్ సమితుల అధ్యక్షులు శ్రీయుతులు కె రామకృష్ణారెడ్డి, అమద్ నాథ్ కుడ్తి, ఎల్ పాండురంగారెడ్డి, డి. ముకుందరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## శాసనసభ్యులకు దేవాంగ సంక్షేమ సంఘం కార్యకర్తల సత్కారం

హైదరాబాద్ ఏప్రిల్ 16

నారాయణగూడ ప్రాంతంలోని తాజ్ మహల్‌లో గత బుధవారంనాడు దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఇటీవల ఎన్నికైన శాసనసభ్యులు శ్రీ లతిన మల్లికార్జునరావు శ్రీ ఎమ్ వీరప్ప ప్రభృతులను సత్కరించారు.

ఆతర్వాత శ్రీ వీరప్ప మాట్లాడుతూ నేత వృత్తి ప్రధానముగాగల అన్నివర్గాలవారు తిలిసి పనిచేయాలని, సంఘ అవసరాలలో తాను తోడ్పడగలనని కార్యకర్తలను ప్రోత్సహించారు.

దేవాంగులు చేనేత వృత్తిపైననే ఆధారపడుట వలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని చొరవ చేసుకుని ఏవృత్తిలో ప్రవేశించి కృషి చేసినా అర్థికముగా అభివృద్ధి చెందగలరని సంఘాభివృద్ధికి తాను అన్ని విధాలా సహకరించగలనని, శ్రీ బత్తిన మల్లికార్జునరావు తెలియచేసారు

ఆతర్వాత అక్కల కోటయ్య మాట్లాడుతూ చేనేత వృత్తికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తున్నదని వివరించారు.

శ్రీ కాలెపు వీర్రాజు వందనసమర్పణ చేశారు.

## పత్రికల ఉత్తమ ముద్రణకు బహుమతులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 16 (యు.ఎన్ ఐ)

కన్నడ దిన పత్రిక ఉదయవాణి బొంబాయి ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు ఉత్తమ ముద్రణకుగాను వరుసగా ద్వితీయ జాతీయ అవార్డు బహుమతులు లభించాయి

ఏ ఇంగ్లీషు దినపత్రికకు ఇంతవరకు ప్రథమబహుమతి లభించలేదు ఢిల్లీస్టేట్స్‌మన్‌కుమాత్రం యోగ్యతాపత్రాన్నిఇచ్చారు

భాషా పత్రికలలో రెండవ బహుమతి మహారాష్ట్ర టెమ్స్‌కు లభించినది. హిందీ దినపత్రిక వంజాబ్ కేసరి ఉర్దూ దినపత్రిక హింద్ సమాచార్‌లకు యోగ్యతాపత్రాలు లభించాయి.

## నిరుద్యోగ విద్యావంతుల ఉపాధికల్పనకు 25కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ ఏప్రిల్ 16 (యు ఎన్ ఐ)

నిరుద్యోగులుగాఉన్న విద్యావంతులకు ఉపాధికల్పించే నిమిత్తం గత సంవత్సరం కేంద్ర మంత్రివర్గం రూపొందించిన పథకాలకుగాను వచ్చే సంవత్సరానికి 25కోటను, వర్తమాన ఆర్థిక సంవత్సరానికి 25కోట్లను కేటాయించినది.

పారిశ్రామిక విద్య, గ్రామీణ ఇంజనీరింగ్ సర్వే వ్యవసాయ సేవా కేంద్రాలు లఘుపరిశ్రమలకు ప్రోత్సాహం రోడ నిర్మాణం, గ్రామీణ మంచినీటి సంధారవనరులకు గత సంవత్సరంకన్నా ఈవిడు ఎక్కువ నిధులను కేటాయించారు

1972-73 బడ్జెట్‌లో ప్రాథమిక విద్యకు 3 కోట్లను పత్రికారంగాల ఉద్యోగ కల్పన పథకాలకు 60కోట్ల రూపాయలు కేటాయించారు.

# పాక్ రాజ్యాంగానికి రాజ్యాంగాసికి మరికొన్ని సవరణలు

ఇస్లామాబాద్, ఏప్రిల్ 16 (యు.పి.ఐ)

ఆగస్టు 14వ తేదీకిముందు ఈనెల21నసే మార్షల్‌లాను ఎత్తివేయడానికి పాకిస్తాన్ అధ్యక్షుడుభుట్టో నిర్ణయించినందునపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ఆమోదించనున్నతాత్కాలిక రాజ్యాంగం ముసాయిదాలో కొన్ని సవరణలు చేసారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు చట్ట వ్యతిరేకంగా లేక రాజ్యాంగానికి భిన్నంగా ప్రవర్తించే వక్షంలో ఆయనను అభిశంసించడానికి సంబంధించిన సవరణను తాత్కాలిక రాజ్యాంగంలో చేర్చుతారు పై సమాచారాన్ని న్యాయశాఖామంత్రి మహమూద్ అలి కాసూరి తెలిపారు పాక్ తాత్కాలిక రాజ్యాంగానికి చేయనున్న మిగతా సవరణలను సోమవారంలోగా నేషనల్ అసెంబ్లీ సభ్యులకు తెలియచేస్తారు.

కరెన్సీ, నాణేములు, చట్టబద్ధమైన నాణెము వివిధవనులు వేతనాలు. అలవెన్సులు దేశ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు మంత్రుల అధికారాలకు సంబంధించి తాత్కాలిక రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేస్తారు.

రాష్ట్ర ప్రభుత్వాలు కాలానుకుంటే ప్రభుత్వ వ్యవహారాలపై పంజాబి, సింధీ పువుభాషలను వాడుకోవచ్చునని జాతీయ భాషలుగా ఉర్దూ బెంగాలీలను వాడుకొనాలని మరో సవరణను ప్రతిపాదించుతారు

సెక్సు, కులం, మతం, ప్రాతివదికగా మళగాలవట్ల వివక్షత చూపకూడదనిప్రభుత్వం అంగీకరించినదని ఈ సందర్భంగా తగు సవరణను చేస్తారని ఆయనఅన్నారు

శాశ్వత రాజ్యాంగాన్ని తయారు చేయడానికై నేషనల్ అసెంబ్లీ 25 మంది సభ్యులుకల ప్రత్యేకమైన కమిటిని ఎన్నుకుంటుంది ఆగస్టు 14వ తేదీవరకు ఈ శాశ్వత రాజ్యాంగాన్ని రచించుతారు. నేషనల్ అసెంబ్లీ ఆగస్టు 14న సమావేశమై రాజ్యాంగాన్ని ఆమోదించగలదు

తాత్కాలిక రాజ్యాంగాన్ని అనుసరించి ప్రభుత్వంపై నేషనల్ అసెంబ్లీపూర్తి అధికారాన్నీ కలిగిఉంటుంది.

## సంపన్న, పేదదేశాల మధ్య సంబంధాలను నిర్ణయించే మహాసభ

"అంక్టాడ్" ప్రాముఖ్యంపై సమితి కార్యదర్శి వివరణ

జెనీవా, ఏప్రిల్ 16 (యు. ఎన్. ఐ)

సంపన్న దేశాలకూ పేద దేశాలకుమధ్య భవిష్యత్ సంబంధాలు ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి వ్యవహారాలమహాసభలో రూపొందుతాయని సమితి కార్యదర్శి శ్రీ కుర్ వాల్డేమ్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇప్పుడు జరుగుతున్న సమితి వాణిజ్య, ఆర్థిక వ్యవహారాల మూడవ మహాసభలో శ్రీ వాల్డేమ్ అన్నారు.

"అంక్టాడ్" (యు. ఎన్. సి. టి. ఎ. డి.)గా బాడుకలోకి వచ్చిన ఈమహాసభను విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు.

## మంత్రి హయగ్రీవాచారికి సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16

హైదరాబాద్ హిందీ ప్రచార సభకు చెందిన నగర జిల్లా సమితి శనివారం గత శుక్రవారంనాడు కాచిగూడ ప్రాంతంలోని టూరిస్టు హోటల్‌లో రాష్ట్ర వందాయతీ రాజ్‌శాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారికి సన్మానం జరిగింది.

హిందీ ప్రచార సభాధ్యక్షులైన శ్రీ హయగ్రీవాచారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలలో సహకరించదలచినదిగా యువకులకు సలహా చెప్పారు హిందీ ప్రచారసభ కార్యకలాపాలకు తాము సహకరించగలమని మంత్రి హామీ ఇచ్చారు.

అంతకుముందు ప్రచారసభ అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణప్ప అతిథులకు స్వాగతం చెప్పారు,

మంత్రి ఈ హయగ్రీవాచారికి హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు ఒక వినతి పత్రం సమర్పించారు

శ్రీ వాదె ప్రసాద్ వందన సమర్పణ చేసారు.

## పారిశ్రామిక వివాదం

హైదరాబాద్. ఏప్రిల్ 16

బెలూరులోని టి.వి.ఆర్. టేల్స్ యజమానికి, అక్కడి పనివారలు సర్వశ్రీ పి.వి. కృష్ణమూర్తి టి. కుప్పస్వామిలకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం ని మిత్తం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

## పన్నులు పూర్తిగా వసూలు చేయాలని సర్పంచ్‌లకు సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 16

పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి కల్యాణదుర్గ్‌లో పంచాయతీ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ పంచాయితీలు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయడానికి వీలుగా సర్పంచ్‌లు పన్ను వసూలు విషయంలో గట్టిగా కృషిచేయాలని ఉద్బోధించారు

మంత్రి యువకమండలి మర్చలకు వెయ్యి రూపాయల నగదు బహుమతి ప్రదానంచేశారు. 1970-71 సంవత్సరములో ఇది ఉత్తమమైనదిగా ఎన్నుకోబడినది. యువజన వ్యవస్థను పటిష్టం చేయడానికి కృషిచేయవలసిందని మంత్రి యువకమండలి అధ్యక్షునికి సలహా ఇచ్చారు

ఆయన రఘువరిపేటలో సర్వోదయ సమావేశానికి హాజరైనారు. ఎక్సైజుశాఖ మంత్రి శ్రీ వి. మహేందర్‌నాథ్ కూడా సమితి సమావేశానికి హాజరైనారు.

## రైల్వే ఇంజనీరుకు అతి విశిష్ట సేవా పతకం

న్యూఢిల్లీ, ఏప్రిల్, 16

ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ చర్యలలో అసాధారణమైన ప్రజ్ఞా పాటవాలు ప్రదర్శించినందుకు ప్రాంతీయ సైన్యానికి చెందిన 472 హెడ్‌క్వార్టర్స్ రైల్వే ఇంజనీర్ బ్రిగేడ్ కమాండర్ బ్రిగేడియర్ పి. వి. గోరేకు అతివిశిష్ట సేవా పతకం లభించింది

తూర్పు రంగంలో రైల్వే కమ్యూనికేషన్లను పునరుద్ధరించేందుకు నియమించబడ్డ ప్రాంతీయ సైన్యం తాలూకు వివిధ రైల్వే ఇంజనీర్ బృందాలకు బ్రిగేడియర్ గోరే నాయకత్వం వహించారు

బ్రిగేడియర్ గోరే 1944లో భారతీయ రైల్వే ఇంజనీర్ సర్వీసులో ఇంజనీరుగా చేరారు. 1960లో ఆయన కమీషన్డ్ అధికారిగా ప్రాంతీయ సైన్యంలో ప్రవేశించారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయ స

# 1971-72 లో నగదున రోజుకు 9 కొత్త తపాలా కార్యాలయాలు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

1971-72 సంవత్సరంలో తంతితపాలా శాఖ రోజుకు నగదున తొమ్మిది తపాలా కార్యాలయాలు ప్రారంభించింది. ప్రస్తుతం దేశంలో లక్షా 4 వేల 828 తపాలాకార్యాలయాలుఉన్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో 22,116 తపాలా కార్యాలయాలు ఉండేవి. 1971-72 సంవత్సరంలో తంతి తపాలాశాఖ కార్యకలాపాలను వివరిస్తూ ఈ శాఖ విడుదలచేసిన నివేదికమూలంగా ఈ వివరాలు తెలిశాయి

వస్తుతం దేశంలో ఒక్కొక్క తపాలా కార్యాలయం 4,981 మంది ప్రజలకు సేవ చేస్తున్నది. తపాలా కార్యాలయాల ప్రారంభించడానికి సంబంధించిన విధానాన్ని సడలించడంవల్ల ప్రస్తుతం ఈ శాఖ గిరిజన ప్రాంతాలలో రక్షణ అవసరాల నిమిత్తం ఒక్కొక్క కార్యాలయానికి నవత్సరానికి 2,400 వరకు నష్టాన్ని భరిస్తూ తపాలా కార్యాలయాలను ప్రారంభించగలదు

సమీక్షా సంవత్సరంలో ఫోస్టాగ్రామీణ పథకాన్ని మరో 36 నగరాలకు విస్తరించారు. 1971 సంవత్సరాంతం వరకు 5 కోట్ల 1 లక్ష చెల్లింపులు పంపబడ్డాయి. 1971లో ఇదే కాలంలోకన్నా ఈ సంఖ్య 10 లక్షలు ఎక్కువ

ఈ సంవత్సరం మరొక 7 కేంద్రాలలో టెలెక్స్ ఎక్స్‌ఛేంజ్‌లు ప్రారంభమైనాయి

టెలిఫోన్ సర్వీసులు

ఉపయోగంలోఉన్న టెలిఫోన్‌సంఖ్య 13 లక్షల 66వేలకు పెరిగింది. 1971 సంవత్సరాంతానికి 47 మార్గాలలో సరాసరి టెలిఫోన్‌సర్వీసు పనిచేస్తున్నది

రక్షణకృషి

పాకిస్తాన్‌తో యుద్ధంజరిగిన సందర్భంలో ఈ శాఖ అతికొద్ది వ్యవధిలో 7వందల టెలిఫోన్, టెలిగ్రాఫ్ సర్క్యూట్లను ఏర్పాటు చేసింది. ఈ విషయంలో ఈ శాఖ చేసినకృషి పలువురి ప్రశంసలకు పాత్రమైంది

ఆర్థిక పరిస్థితి

మార్చి 1972తో అంతమైన సంవత్సరంలో ఈ శాఖకు రూ. 291 కోట్ల ఆదాయం వచ్చింది. గత సంవత్సరంలోకన్నా ఈ మొత్తం 5 కోటు ఎక్కువ. ఇదే సమయంలో ఈశాఖ ఖర్చులు సుమారు 6 కోటు తగ్గాయి. ఫలితంగా ఈశాఖ రూ. 22 కోట్ల 9 లక్షల మిగులును సాధించింది

టెలికమ్యూనికేషన్ సామగ్రిల తయారీ కర్మాగారాలు

సమీక్షా సంవత్సరంలో టెలికమ్యూనికేషన్ సామగ్రిల తయారీ కర్మాగారాలలో 70 కోట 8 లక్షల రూపాయల విలువచేసే పరికరాలు తయారు కావలసని అశిస్తున్నారు ఇంతకుముందు సంవత్సరంలో రూ. 64.8 కోట 22 లక్షల విలువచేసే పరికరాలు మాత్రమే తయారయ్యాయి

ఈ సంవత్సరం వెకోర్పేవ్ ప్రసారికలు తయారుచేసే కార్యక్రమాన్ని ఈ కర్మాగారాలు మొట్టమొదటిసారిగా చేపటాయి. 61మీటర్ల పొడవుగల ఒక ప్రసారిక ఇప్పటికేతయారైంది. 91మీటర్ల పొడవైన మరొక ప్రసారిక ప్రస్తుతం తయారవుతున్నది

వాడకందార్లు ఉపయోగించే అంతెల టెలిఫోన్ పీటర్ల తయారీకి సంబంధించిన పరిశ్రమ ఒకటి ఆమోదించబడింది 1974 సంవత్సరాంతంలో పీటి ఉత్పత్తి ప్రారంభంకావచ్చునని భావిస్తున్నారు.

## సల్లగొండజిల్లాలో హరిజనులకు ఇండ్ల స్థలాలు

హైదరాబాదు ఏప్రిల్ 16

నల్లగొండజిల్లా పరిధిలో 4.5 స్థాయి సంఘాల సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓయ్య అధ్యక్షతన ఏప్రిల్ 12న నల్లగొండలో జరిగింది

జిల్లా కలెక్టర్ సమావేశంలో ప్రసంగిస్తూ 1971-72 సంవత్సరంలో 2766 హరిజన కుటుంబాలకు యిండ్ల సౌకర్యం కల్పించే దృష్టితో 2,69,000 రూపాయిల ఖర్చుతో 200 ఎకరాల భూమి సేకరించబడిందని అన్నారు. ఇండ్ల నిర్మాణం నిమిత్తం 1971 హరిజన కుటుంబాలకు 1,30,000రూపాయిల సహాయం మంజూరు చేశారని కూడా అన్నారు.

జిల్లాలో దినోటిపై చేయబడిన గిరిజనుల యిండ్ల నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ రైతులకు గత సంవత్సరం 88,200 రూపాయిల మంజూరు చేశారని కలక్టరు అన్నారు. ఈ మొత్తం నుండి 87,924 రూపాయిలను 87ఎకరాల భూమి సేకరణకు వినియోగించాలనీ, 496 గిరిజన కుటుంబాలకు యిళ్లస్థలమిని పంపిణీ చేశారని అయన అన్నారు. అర్హులుగా వెనుకబడిన తరగతులు షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థుల సమితం 77,000 రూపాయల బోర్డింగ్ గ్రాంటును యీ సమావేశంలో మంజూరు చేశారు

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి సభ్యుడు శ్రీ వెంకయ్య, పర్యటకులు సమావేశంలో పాల్గొనగించారు.

నల్లగొండ జిల్లాలో 25 బాల్వాడీలను ప్రారంభించే పథకాన్ని ప్రభుత్వానికి పంపడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు

## మాజీ సైనికుల పునరావాసానికి కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఇటీవల జరిగిన భారత పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొని కోల్పోయిన రక్షణ దళ సభ్యుల కుటుంబాలలో ఇద్దరు సభ్యులు వరకు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో 9వ తరగతి, 4వ తరగతి ఉద్యోగాలను ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉద్యోగాలను కల్పించడంలో అకుటుంబసభ్యులు ఉపాధి కల్పన వ్యవహారాల కార్యాలయాలలో నమోదు చేసుకుంటూనే నేరుగా ఉద్యోగాలను ఇచ్చే నిర్ణయం జరిగింది

ఈ పోకర్యం ఇటీవలి యుద్ధంలో పాల్గొని కోల్పోయిన వారి సతీమణికి, కుమారులకు కుమార్తెలకు, లేక ఆకుటుంబాన్ని ఆదుకొనడానికి సమ్మతించిన దగ్గర ఒండ్రువులకు వర్తిస్తుంది.

మూడవ తరగతి, నాలవ తరగతి ఉద్యోగాలను ఉపాధికల్పన వ్యవహారాల కార్యాలయాల్ద్వారా కల్పించడం విషయంలో రిజర్వు చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు అంగవైకల్యం పొందిన మాజీ రక్షణదళ సభ్యులకు ప్రాముఖ్యత నిస్తారు

కేటాయించిన కోటా ప్రకారంగా 9వ తరగతి ఉద్యోగాలలో 10 శాతం, 4వ తరగతి ఉద్యోగాలలో 20 శాతం ఉద్యోగాలను ఇవ్వడంలో వికలాంగులైన మాజీ రక్షణదళ సభ్యులకు ప్రాధాన్యతనిస్తారు ఈ విధానాలను రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు పరచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థల ప్రధాన అధికారులను కూడా మాజీ రక్షణదళ సభ్యులకు పాల్గొని కోల్పోయిన రక్షణదళ సభ్యుల కుటుంబ సభ్యులకూ కొన్ని ఉద్యోగాలను రిజర్వు చేయవలసిందిగా కోరడంజరిగింది

ఈనిర్ణయాల అమలును పరిశీలించి అమలు జరిగేటు చూడడానికి ఒక ప్రత్యేక సమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ప్రత్యేకించి కల్పించిన ఈసౌకర్యాలు సరైన వ్యక్తులకే లభ్యమయ్యేటట్లు కూడా ఈ సమం చూస్తుంది.

కిన్నెర నాట్యరంగ ఇటీవల "రవీంద్ర భారతి"లో ప్రదర్శించిన "విషకన్య" నాటకంలో ఒక దృశ్యం.

# ఈనాలుగు రిజర్వేషన్ పద్ధతి రద్దుచేసేందుకు త్వరలో ఆర్డినెన్స్

## ఎస్సీ, ఎస్టీ శాఖమంత్రి మహేంద్రనాథ్ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 16

హైదరాబాదు లాలాచెరువు ఈ లక్ష్యాన్ని రిజర్వు చేసుకోకుండా నిరోధించడానికై ప్రభుత్వం త్వరలోనే ఒక ఆర్డినెన్స్ జారీచేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ శాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ వెల్లడించారు.

ఇటీవల పడిగలవసి అయితే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఈ పారిశ్రామికుల సహకార సంఘాలు వృద్ధిచెందితప్ప ఇది సాధ్యంకావని నిజానికి అధ్యక్షతవహించిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ అభిప్రాయపడారు

కార్యక్రమానికి గీత పారిశ్రామిక సంఘం ప్రధాన తన గౌరవార్థం ఇటీవల భూదాన పోచంపల్లి గ్రామంలో ఏర్పాటయిన ఆహిరంగసభలో మాట్లాడుతూ అయన పైవిధంగా అన్నారు.

గీతపారిశ్రామికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఒక సంస్థను సంఘాన్ని నెలకొల్పడానికి ఈవరకే చర్యలుగైకొన్నట్లు మంత్రి చెప్పారు.

వేలంవర్జతని రద్దుచేసినట్లయితే గీత పారిశ్రామికుల ఉపాధినష్టపోయాలు

నల్గొండ జిల్లాలో గీతపారిశ్రామికుల సహకార సంఘాలు ఏర్పడి ఈ పథకాన్ని అమలుపరచడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీ పున్నయ్యగౌడ్ తదితరులు ప్రసంగించారు.

నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ ఓబయ్య తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

సంఘ కార్యదర్శి శ్రీ గడ్డం సర్వోత్తములు వందన సమర్పణ చేసారు.

## చంద్రమండలం నుండి విశ్వరహస్యాలను తెలియజేసే ఫొటోలు

స్పేస్‌సెంటర్, ఏప్రిల్ 16 (ఎపి)

"అపోలో - 16" వ్యోమ యాత్రికులు చంద్రమండలంనుండి తీసికొన్న ఫొటోలు విశ్వాంతరాళ సృష్టి రహస్యాలను వెల్లడించగలవని భావిస్తున్నారు.

"అపోలో-16" వ్యోమ యాత్రికుడు జాన్‌యంగ్ ఈ ఫొటోలు తీసారు. ఇతడు అయన దేనిని ఫొటో తీసారో దాని నిజంతో చూడలేరు "ఫార్-అల్ట్రావయొలెట్" కెమెరాలను, "స్పెక్ట్రోగ్రాఫ్"లను అయన ఉపయోగిస్తారు. ఒక విధంగా ఇది టెలిస్కోప్ కెమెరాగా పనిచేస్తుంది

ఉదజని మొదలైన వాయువుల ఉనికిని, అవి ప్రసరించేవి అల్ట్రావయొలెట్ కాంతి ద్వారా ఈ కెమెరాలు గుర్తిస్తాయి

## అగ్నిప్రమాద బాధితులకు చౌకగృహాలు

పెద్దూర్ పథకానికి క్రైస్తవ సంస్థ సహాయం

అనంతపూర్, ఏప్రిల్ 16 (యు ఎస్ ఐ)

అగ్నిప్రమాదంవల్ల నిర్వాసితులైన 400 కుటుంబాలకు 100 పేద కుటుంబాలకు ఇక్కడికి దగ్గరలో ఉన్న రాజీపేటలో పునరావాసం కల్పించడానికి "రాయలసీమ అభివృద్ధి ట్రస్టు" పథకం సిద్ధంచేసింది

స్పెయిన్ దేశానికి చెందిన మాజీ క్రైస్తవ మత్పచారకుడు విన్సెంట్ ఫెరర్ ఈ ట్రస్టుకు వేదికింగ్ డైరెక్టర్

ప్రతి కుటుంబానికి ఒకగది ఉండే ఇళ్ల నిర్మించే పథకం అమల్లోకి తెచ్చేటను స్థానిక మునిసిపల్ టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు తయారుచేస్తున్నది ఈ పథకానికి క్రైస్తవ సేవాసమితి (కాస్) డబ్బుసహాయంచేస్తున్నది.

అనంతపురం జిల్లాలో హరిజనులకు, ఇతర అభిహీన వర్గాలవారికి నివాస సౌకర్యాలు కల్పించడానికి పథకం చేపట్టనట్లు ఫెరర్ ఒక ప్రకటనలో తెలియజేసారు

## ఎరువుల సంస్థకు 166 లక్షల లాభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రసాయన ఎరువుల తయారీ భారతీయ సంస్థ 1971-72వ సంవత్సరంలో దేశంలో వివిధ విభాగాలలో విద్యుచ్ఛక్తి కొరత నిద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయాలు వలన కారణాల మూలంగా ఉత్పత్తితగుదల మూలంగా నష్టం వాటిలినప్పటికి మొత్తం మీద కోటి 66 లక్షల రూపాయల మేరకు లాభాలు గడించింది. తరుగుదల, తీసుకొన్న ఋణాలపై వడ్డీమినహాయించకుండా లెక్కగడితే ఈ లాభం 17 06 78 04గా వరకు ఉన్నదని ఈ సంస్థ వార్షిక నివేదికనుబట్టి తెలుస్తున్నది ఈ సంస్థ 1969-70లో 5 కోట్ల 51 లక్షల మేరకు లాభాలు గడించింది

# '73 సెప్టెంబర్‌లో ఐదవ ప్రణాళిక ముసాయిదా సిద్ధం

అహ్మదాబాద్ ఏప్రిల్ 16 (పిటిఐ)

ఐదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా 1973 సంవత్సరం సెప్టెంబర్ నెలలోగా సిద్ధమవుతుంది 1974 మార్చినెల ఒకటో తేదీనాటికి ప్రణాళిక తుదిరూపం పూర్తవుతుంది

పనింగ్ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సన్న ఇక్కడి పత్రికాగోష్ఠిలో ఈవిషయం ప్రకటించారు

ప్రణాళిక ముసాయిదాను జాతీయాభివృద్ధిమండలి చర్చిస్తుందనీ, ప్రణాళికకు తుది స్వరూపమీ చేయముందు జాతీయసాయిలో చర్చ జరగాలని అయన అన్నారు

దుర్భర దరిద్రావస్థలోఉన్న ప్రజాపేదలజీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచడం, ఐదవ ప్రణాళిక ముఖ్యలక్ష్యమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు

మంచినీరు విద్యా రోగ సౌకర్యాలు మొదలైన కనీస సౌకర్యాలను కల్పిస్తూ, ఆహారం, వసతులు గృహవసతి మొదలైన అవసరాల విషయంలో ఇప్పటికంటే వారి పరిస్థితిని మెరుగు పరచవలసి ఉందని అయన అన్నారు.

### చిన్నకారు ప్రాజెక్టు

అసంఖ్యాక పేదప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరచే గృహాత్ ప్రణాళికల్ని పాటించవలసిన అవసరం దృష్ట్యా చిన్నకారు ప్రాజెక్టులవంటి పథకాలకు ప్రాధాన్యం లభించదని అయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## జనసంఘ్ అభ్యర్థులతో అమెరికన్ అధికారుల సమావేశం అంతర్యం

### సి. బి. ఐ దర్యాప్తుకై సేతీ అభ్యర్థన

న్యూఢిల్లీ ఏప్రిల్ 16 (పిటిఐ)

అమెరికా దౌత్య కార్యాలయాధికారులు ఇటీవలి ఎన్నికలలో ఇండోర్‌కు వచ్చి జనసంఘ్ అభ్యర్థులను కలుసుకొన్నారని ఏప్రిల్ 18న కేంద్రానికి ఈ విషయం తెలుపుతూ సి.బి.ఐ. ద్వారా విచారణ జరిపించాలని కోరామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యతిరేక విలేకరుల గోష్ఠిలో చెప్పారు

ఇటీవల పార్లమెంటులో శ్రీ సేతీ చేసిన ఆరోపణ ప్రస్తావనకు వచ్చినప్పటికీ కేంద్రానికి విషయం తెలియదు జనసంఘ్ పార్లమెంటు సభ్యులు ఆరోపణను ఖండించారు

ముగ్గురు అమెరికా దౌత్య కార్యాలయపు కారులు జనసంఘ్ అభ్యర్థులను కలుసుకొన్నమాట నిజమేకాని డబ్బు పంపిణీ చేసినట్లు సమాచారం అందలేదని వారు ఇండోర్‌లో ముసిం పాంతాలలో తిరిగారని ముఖ్యమంత్రి శ్రీ సేతీ తెలిపారు.

## 1970-71 లో ఇండియన్ ఆయిల్ సంస్థ లాభాలు తగ్గుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఇండియన్ ఆయిల్ సంస్థ 1970-71 సంవత్సరంలో 15 కోట్ల 77 లక్షల రూపాయలు లాభం ఆర్జించినట్లు ఈసంస్థ తమ వార్షిక నివేదికలో వెల్లడిచేసింది

1970-71 సంవత్సరంలో ఈ సంస్థ తమ ఉత్పత్తిని వ్యాపారాన్ని అధికపరచినప్పటికి 1969-70 లో ఆర్జించిన లాభంకన్న 1970-71 లో లాభాలు తగ్గిపోయాయి ముడిచమురు ధరలు పెరగడంవలనే లాభాలు తగ్గిపోయాయని తమ వార్షిక నివేదిక వెల్లడిచేసింది 1969-70లో ఈ సంస్థ ఆర్జించిన లాభం 20 కోట్ల 41 లక్షల రూపాయలు

ఈ సంస్థ శాలాకు మూడు చమురు శుద్ధి కర్మాగారాలు 1969-70లో కన్నా 1970-71లోనే ఎక్కువ ముడిచమురును సరుకుచేశాయి. 1969-70లో 62కోట్ల 50లక్షల టన్నుల ముడిచమురును శుద్ధి చేయగా 1970-71లో 63కోట్ల 40 లక్షల టన్నులను ముడిచమురును శుద్ధిచేయడం జరిగింది. 1970-71లో ఈ సంస్థ మొత్తం 720 కోట్ల 1లక్ష రూపాయలు వ్యాపారం చేసింది. అయితే 1969-70 కన్న ఇది 85 కోట్ల 16 లక్షలు ఎక్కువ.

బరౌనీ చమురుశుద్ధి కర్మాగారం, గుజరాత్ చమురుశుద్ధి కర్మాగారాలు రెండూ తమ ఉత్పత్తిని 1969-70 కన్నా 1970-71లో అధికం చేశాయి. కాని గౌహతి చమురుశుద్ధి కర్మాగారంలో ఉత్పత్తి 1969-70 కన్నా 1970-71 లో తగ్గిపోయింది దీనికి ముఖ్యకారణం తరచు విద్యుచ్ఛక్తి సరఫరాలో వచ్చిన అవరోధాలని ఈసంస్థ తమ వార్షిక నివేదికలో తెలియజేసింది.

వస్తుతం ఈసంస్థ హల్దియా చమురుశుద్ధి పాకేజును నిర్మిస్తోంది. ఈ పాకేజు 1973 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ పాకేజు నిర్మాణానికి 67 కోట్ల 50 లక్షల రూపాయలు వ్యయం కావచ్చని అంచనా

దేశంలో పెట్రోలియం పరిశ్రమ విషయంలో ఇండియన్ ఆయిల్ సంస్థే అత్యధికంగా అమ్మకాలు కొనసాగిస్తున్నది. 1970-71లో ఈసంస్థ 5 కోట్ల 55లక్షల రూపాయల విలువచేసే 2,73,800 టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది దేశంలో మొత్తం ఈ సంస్థ అమ్మకాల మొత్తం 116 కోట్ల 10 లక్షల లీటర్లు. ఈ అమ్మకాలు 1969-70 లోని అమ్మకాలకన్నా 9 కోట్ల 70 లక్షల లీటర్లు ఎక్కువ

వస్తుతం ఈ సంస్థ హైదరాబాద్‌లో ఒక పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నది దీనికి 2 కోట్ల 60 లక్షల రూపాయలు వ్యయంకాగలదని అంచనా. ఉత్పత్తులను అభివృద్ధి చేసేవనులను చేపట్టడమేకాక, వాడకందార్లకు సాంకేతిక సర్వీసు కూడా ఈ కేంద్రం కల్పిస్తుంది.


పురోభివృద్ధి కర్షకులు
కరువు కాటక పరిస్థితులకు లేదా,
నీటి ఎద్దడివల్ల పంటలు లేకపోయిన
సంప్రదించండి: ఫోన్ నెం: 434551పి పి.
మైక్రో ఫెర్టిలైజర్స్ అండ్ ఎలైడ్ ఏజన్సీస్
ఎగిల్బర్లీ కన్సల్టెంట్స్
ఇంటి నెం. 4/4/456, గుజరాతి గల్లీ సులాన్ బజార్, హైదరాబాద్-1ఆంధ్ర
"మిక్ నెల్స్" వాడి అద్భుతమైన ఫలితాలు పొందండి
(A.A.)



రిపబ్లిక్‌ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్
మౌలాలి-హైదరాబాద్-40
సాంకేతికం మరియు వస్తుతంవున్న ఇతర వదవులకు లేదా ఇకమందు ఎన్నికైనవారికి ఇంటర్వ్యూల, ఎంపికచేయుటకుగాను సమయానుకూలంగాఏర్పాటు చేయబడు ఎన్నికల కమిటీలో సర్వీసునుచేయు నట డైరెక్టర్లకు ఉపకార వేతనం చెల్లించు అమోదమునకు భారత ప్రభుత్వం, కంపెనీలాబోర్డుకు దరఖాస్తు తయారు చేయబడుచుంది ఇందుమూలమున తెల్పడమైనది.
వి. ఉదయకుమార్
సెక్రెటరీ అండ్ లీగల్ ఎకౌంట్స్ ఆఫీసర్



ముఖ్యమైన విషయాలు


1972 ప్రఖ్యాతిగాంచిన కొత్తమోడల్ నెలకు రు. 5/-ల వాయిదాలపైన లభిస్తుంది. లిటర్ ఫ్యూఫో రాలి- 4 బ్యాండు ట్రాన్సిస్టర్ లిట్ తో గొలెన్ బ్యాటిలెట్ రేనం గ్యారంటి బాబాదారు పూర్తిగా తృప్తిచెందుచున్నారు నేడే ఇంగ్లీషులో బ్రాయండి. గుడ్ సర్వీస్ ప్లాకెట్‌లో పంపబడును
ROCKY CO. (A.B.) 10/84 Old Rejendranagar
NEW DELHI



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఇన్‌టెన్సివ్‌మిల్క్ సప్లయి స్కీమ్ మేనేజర్ కార్యాలయం, వరంగల్-1.
చీప్ టెండర్ నోటీసు
టెండరు నెం : 719/ఐఎమ్ఎస్/వరంగల్/71-72
దిగువ తెల్పిన పాల సేకరణ మరియు పంపిణీ మార్గాలలో వరంగల్ డెరీనుండి రైతుల పాల రవాణాకు గుర్తించిన రవాణా కంట్రాక్టర్లు మరియు ప్రైవేట్ యజమానుల నుండి దిగువ తెల్పిన వారు సీల్డు టెండర్లను కోరుచున్నారు.
పాల సేకరణ :

| మార్గం పేరు | ట్రిప్పుల సంఖ్య | కిలోమీటర్లలో రాను-పోను మజూరు దూరం |
|---|---|---|
| 1. హుజూరాబాద్-వర్కాల-హన్మకొండ | 1 | 120 కి మీటర్లు |
| 2 హన్మకొండ-ములుగు గోవిందరావు పేట మనుమూర్ - ములుగు - హన్మకొండ | 1 | 200 కి మీటర్లు |
| 3 హన్మకొండ-సిద్ధిపేట | 1 | 160 " |

II ప్రాంతిన పాల పంపిణీ:

| | | | |
|---|---|---|---|
| 1. వరంగల్ డెరీ-జాఫర్‌పేట | 1 ఉదయం | 40 | " |
| వరంగల్ డెరీ | 1 సాయంత్రం | 25 | " |
| 2. వరంగల్ డెరీ-కరీమాబాద్ | 1 ఉదయం | 50 | " |
| వరంగల్ | 1 సాయంత్రం | 30 | " |

టెండరు దిగువ తెల్పిన వారి కార్యాలయానికి 4-5-72 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోపు అందజేయవలెను టెండరు అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు తెరువబడును.
పాల రవాణా కంట్రాక్టుల నియమ, నిబంధనల వివరాలు మేనేజర్ కార్యాలయం ఇంటెన్సివ్ మిల్క్ సప్లయి స్కీమ్ వరంగల్ నుండి 3-5-72 వరకు పని రోజున ఉదయం 11-00 నుండి 5-00 గంటలు. రు 10-30 దిగువ ఎకౌంటువదుకువలసిన డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి పొందవచ్చును.
"పశుత్వ వ్యాపార స్కీమ్స్‌పైన" 124-బ్యాపిటల్ లిట్ లే (డి) ఇతరమినహాయిస్తే పథకాలు కె ఐ ఎమ్ పి XIII ఇన్‌టెన్సివ్ మిల్క్ సప్లయి స్కీమ్ వరంగల్ (6) బ్యాపిటల్ ఎకౌంటుపైన లగ్గింపు రసీదులు, రికవరీలు ఇతర రసీదులు. టెండర్ ఫారాల అమ్మకం
టెండర్లవెంట ధరావతు పెకం రు: 1,000/- (వెయ్యి రూపాయలు) ప్రతిమార్గానికి డిమాండ్ డ్రాఫ్ట్ మేనేజర్ ఇన్‌టెన్సివ్ మిల్క్ సప్లయి స్కీమ్, వరంగల్ వారి పేర ప్రాసి జతపరుచవలెను.
ఎస్. పాండురంగారావు
మేనేజర్
ఐ ఎమ్. ఎస్. ఎస్. వరంగల్
(DIPR-52)


## ఈజిప్టు-భారతదేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్యశాఖ శాలాకా పరిక్షకు శ్రీ ఎస్ ఐ ఎస్ ఛత్వాల్ నాయకత్వాన భారత వాణిజ్య ప్రతినిధివర్గం నేడు ఇక్కడనుంచి ఐదులు దేరి కైరో వెళుతోంది ప్రస్తుతపు వాణిజ్య వ్యాపారాల ఎలా అవలు జరుగుతున్నదీ మధ్యంతర సమీక్ష పరిశీలించే నిమిత్తం వీరు కైరో వెళుతున్నారు. ఈజిప్టు ప్రతినిధులతో వారంరోజులపాటు చర్చలు జరుగుతాయని భావిస్తున్నారు ఈజిప్టు-భారత దేశాలమధ్య మున్ముందు వాణిజ్యాభివృద్ధికి గల అవకాశాలను గురించి కూడా భారత ప్రతినిధివర్గం పరిశీలన జరుపుతుంది


రెండేళ్ళ ఇంటర్మీడియట్ పరీక్షలు 1972
విద్యార్థి మాడల్ పేపర్స్
(తెలుగులో)
ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు 1972లో పద్నుముఖ్యమైన ప్రశ్నలకు సులభమైన శైలిలో జవాబులు వ్రాయబడినవి అనుభవజ్ఞులైన కళాశాలల ఉపాధ్యాయులచేత వ్రాయించబడినవి. అన్ని సబ్జెక్టులకు వేరువేరుగా వింటు చేయబడి ఆంధ్ర దేశంలోని అన్ని ముఖ్యమైన పునశ్చరణల పాఠాలలో అమ్మకమునకు సిద్ధముగానున్నవి. మీకు దొరకనిచో కొంత డబ్బు అడ్వాన్సుగా పంపి ఈ క్రింది అడ్రసు నుండి తెప్పించుకొనగలరు. పోస్టేజి ఉచితము.
విద్యార్థి పబ్లికేషన్స్,
2 లాల్‌బహదూర్ స్టేడియం హైదరాబాద్-1.
(B.A.P.)


## నగరంలో సినిమాలు

| | |
|---|---|
| అజంతా | దాస్తాన్ |
| అక్బర్, సుందర్ | |
| రామకృష్ణ 35 ఎం.ఎం. | |
| దిల్లార్ | ...పర్‌ఫోర్ |
| పరవరంగ్ | |
| లత | ...బాంబేటు గోవా |
| మినర్వా | |
| సంగీత | |
| అశోక్ | దోరహా |
| మనోహర్ | |
| కల్పన | ఉపహార్ |
| ఆషా | |
| సైక్లిస్ | |
| లిబర్టి | ఖలిదాస్ |
| స్వామి | |
| పాగర్ | |
| అమర్ | |
| చిత్రాజి | |
| సంగం | |
| కమల్ | |
| బసంత్ | |
| సెలెక్ | |
| సుందర్స్ | |
| అంజలి | |
| అలంకార్ | |
| ప్రభాత్ | |
| వెంకటేశ్ | |
| ప్యారడైజ్ | |
| రామకృష్ణ 70 ఎం.ఎం. | ...సబాటా |
| నటరాజ్ | ..ఈగల్ ఓవర్ లండన్ |
| టివోలి | ...డాక్టర్ బెర్డీ హౌస్ ఆఫ్ హారర్స్ |
| ఎట్‌హోమ్ | .. రాబరీ |
| ప్రాణా | ... బిట్ నెస్కెల్ |
| విక్రాంతి | ...దుష్మన్ |
| దివిత్ | ...విలువడుగా |
| కృష్ణ | ...జానీ మేరానామ్ |
| రహత్ | ...బాంబేటు గోవా |
| కాలాజి | ...మహమ్మద్ బిన్ తుగక్ |
| శాంతి | ...మా యింటి కోడలు |
| నూర్‌మహల్ | ...ప్రేమనగర్ |
| అలంకార్ | ...కలెక్టర్ జానకి |
| దిలాలయి | ...కథానాయకుడు |
| సవరంగ్ | ...రైతు కుటుంబం |
| పరమేశ్వరి | ...భార్యాభర్తలు |
| పూర్ | ...రాజమహల్ |
| ప్రభాత్ | ...బులెమ్మ బులోడు |
| రామకృష్ణ | ...బందిపోటు భయంకర్ |
| సరస్వతి | ...బిదలపాట్లు |
| లక్ష్మి | ...కైయిన్ |
| జగదాంబ | ...ఎయిర్ పోర్ |
| మనోరమ | ...జరూరత్ |
| లీలామహల్ | .. గుడి |
| రాజేశ్వరి | ...నవరూర రామాయణం |
| మహాలక్ష్మి | ...మనవు మాంగల్యం |

## విశాఖపట్టణంలో సినిమాలు

| | |
|---|---|
| అలంకార్ | ...కలెక్టర్ జానకి |
| దిలాలయి | ...కథానాయకుడు |
| సవరంగ్ | ...రైతు కుటుంబం |
| పరమేశ్వరి | ...భార్యాభర్తలు |
| పూర్ | ...రాజమహల్ |
| ప్రభాత్ | ...బులెమ్మ బులోడు |
| రామకృష్ణ | ...బందిపోటు భయంకర్ |
| సరస్వతి | ...బిదలపాట్లు |
| లక్ష్మి | ...కైయిన్ |
| జగదాంబ | ...ఎయిర్ పోర్ |
| మనోరమ | ...జరూరత్ |
| లీలామహల్ | .. గుడి |
| రాజేశ్వరి | ...నవరూర రామాయణం |
| మహాలక్ష్మి | ...మనవు మాంగల్యం |

## నగరంలో నేడు

విధాన సభకు ఎన్నికైన శ్రీయుతులు టి అంజయ్య (కార్మిక శాఖ మంత్రి), ఎం మానిక్‌రావు (మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి), ఎల్ నారాయణ, నాగం కృష్ణారావు వై. సత్యనారాయణలకుటోలక్ పూర్ సంక్షేమ-అభివృద్ధి సంఘం. టోలక్ పూర్ శివాజీ యువజనసంఘం ఆధ్వర్యాన సాయంత్రం 6-30 గంటలకు టోలక్ పూర్‌లో సన్మానసభ జరుగుతుంది మాజీ మేయర్ శ్రీ కె కొండారెడ్డి. మాజీ కౌన్సిలరు శ్రీ యం.బి. కుమార్, శ్రీ వి. ఎస్. రావు శ్రీ ఎం ఎల్. దేవరాజ్ ప్రసంగిస్తారు రాత్రి 8 గంటలకు బుర్రకథ

* * *

పాత నగరంలోని 18, 23 వార్డులలో తెలంగాణ ప్రజాసమితి సదస్సు ఏప్రిల్ 17న సాయంత్రం 6-30 గంటలకు పాలీ బండలో సుధాటాకీసువద్ద జరుగుతుంది ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ కె. సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీమతి జె తేజేశ్వరీ బాయి, శ్రీ సంతపురం మువీరరావు, శ్రీ జి. వి. నర్సింహా కార్యదర్శి శ్రీ ఇ వి. పద్మనాభం, బి దీవిశాల్ పిట్టి ప్రభృతులు ప్రసంగిస్తారు.


దాహం అతిథులు వస్తున్నారు
ల

నేడే చూడండి
SHARADA TALKIES
(Saroornagar)
శారదటాకీస్-సరూర్‌నగర్
"చిన్ననాటి స్నేహితులు"
తా:-ఎన్ టి రామారావు, జగ్గయ్య, శోభన్‌బాబు వాణిశ్రీ, దేవిక,రాజబాబు
మ: 2-30 6-30, 9-30
(ఆర్-6077)

13వ సంయుక్త వారం
పిల్లా?పిడుగా?

దీపక్-హైదరాబాద్
రోజూ 4 ఆటలు 3-30, 6-30,9-30
ఏ ఎన్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి
వీనస్‌పిక్చర్స్
పెళ్ళికానుక

ఏ నాగేశ్వరరావు, బి సరోజాదేవి, కృష్ణకుమారి, జగయ్య రేలంగి, గిరిజ గుమ్మడి
దర్శకత్వం: శ్రీధర్
అలంకార్-సికిందరాబాద్
రోజూ: 2-30, 6-00, 9-30
-నవయుగ

నేడే చూడండి
కళాం సమర్పించు
శ్రీ కల్పనచిత్ర వారి
సోమరిపోతు

తా॥ చలం, విజయలలిత జ్యోతి లక్ష్మి, ఛాయాదేవి, రాజనాల, అల్లురామలింగయ్య చంద్రమోహన్
సంగమ్ హైదరాబాద్
కమల్ బాదర్‌ఘాట్
ఆటలు: మ: 2-30, 6-00, 9-30
చిత్రాంజలి-సికిందరాబాద్
2-00, 6-00, 9-30
ప్రభాత్ ఖమ్మం
రమేష్ నిజామాబాద్
శ్రీనివాస్-వరంగల్

## చంచల్‌గూడ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

హైదరాబాద్ ఏప్రిల్ 16

చంచల్‌గూడ పాంతంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఈనెల 14వ తేదీన శ్రీ అబ్దుల్ వహాబ్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ శ్రీ ఎమ్ అబ్దుస్ సలామ్‌ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

గత సంవత్సరం నిర్వహించిన కళాశాల కార్యక్రమాలను ప్రిన్సిపాల్ సమర్పించిన నివేదికలో వివరించారు

విద్యార్థులు క్రమశిక్షణలో శ్రద్ధగా చదువుకోవాలని ముఖ్యఅతిథి శ్రీ సలామ్ ఖాన్ తమ ఉపన్యాసంలో సలహా చెప్పారు

కళాశాలలో నిర్వహించిన ఆటలు సారస్వత కార్యక్రమాలలోని విజేతలకు శ్రీ అబ్దుల్ వహాబ్‌ఖాన్ బహుమతులు పంచిపెట్టారు

సంయుక్త కార్యదర్శి శ్రీ ఇజాదుల్లా వందన సమర్పణ చేసారు

సమావేశం తర్వాత సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు

భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ, భవనాల సమూనాలను పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావుకు చూపుతున్న జనరల్ మేనేజర్ శ్రీ సి బి. కరియప్ప

కమల్-హైదరాబాద్
17, 18 19, 20 తారీఖులు
ఉదయం 11-15 గం॥కు
అనార్కలి
తా:- ఎ నాగేశ్వరరావు, అంజలి ఎస్ వి రంగారావు, కన్నాంబ

సాగర్-హైదరాబాద్
17,18 19 20 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
ఉండమ్మాబొట్టుపెడుతా
తా:- కృష్ణ జమున. నాగభూషణం, జానకి, నాగయ్య

బాలాజీ-ముషీరాబాద్
17, 18. 19 20 తారీఖులు
ఉదయం 11-00 గం.
మహామంత్రి తిమ్మరుసు
ఎన్ టి రామారావు. ఎస్ వరలక్ష్మి దేవిక ఎల్ విజయలక్ష్మి. గుమ్మడి. రేలంగి

సుదర్శన్
ఎయిర్ కూలర్డ్
17. 18. 19, 20 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
ప్రైవేటు మాష్టారు
(కొత్తప్రింటు)
తా:- కృష్ణ, కాంచన, రామ్మోహన్, గుమ్మడి, రేలంగి
స్త్రీలకు ప్రత్యేకతరగతి రు 60 పైకలదు

నేడే చూడండి
వర్మ ఫిలిమ్స్
'బలిదాన్'
ఈ సుమన్ కలర్

మనోజ్‌కుమార్. సైరాబాను, దేవ్‌కుమార్ హీరాలాల్, బిందు. మన్‌మోహన్
దర్శకత్వం: రవిటాండన్
సంగీతం: శంకర్ జైకిషన్
అశోక్ హైదరాబాద్
స్కైలైన్ కల్పనా
ఆటలు: 3-15, 6-30, 9-30
ఆషా
మనోహర్
ఆటలు: 2-30, 6-00, 9-30
లిబర్టీ-వాండేడ్
-పావనీ ఫిలిమ్స్ రిలీజ్

## ఖనిజసంపద అన్వేషణలో వైజ్ఞానిక, సాంకేతికశాఖకృషి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

దేశంలోని ఖనిజసంపదను కనుగొనేందుకు ముమ్మరమైన సర్వేలు నిర్వహించడంలో భారీస్థాయిలో ప్రాథమిక ఏర్పాటు చెయ్యడం ద్వారా 1971-72 సంవత్సరంలో వజ్రాలశాఖ సంఘానికి వైజ్ఞానిక సాంకేతికశాఖ సహాయపడింది. లోగు లిగ్నైటు ఇనుము ఇనుము కాని ఇతరలోహాలను సర్వే చెయ్యడంలోనూ, సముద్ర నదీగర్భాలలోనూ, అడవుల లోనూ భూగర్భాలలోనూ ఉన్న సహజ సంపదను సర్వేచేయడంలోనూ నిమగ్నమై ఉన్న వివిధ సంస్థల కార్యకలాపాలను మదింపు చేసేందుకూ, ఈసంస్థలు అసంపూర్తిగా వదలివేసిన కార్యక్రమాలను కనుగొనేందుకూ ఈశాఖ అనేక బృందాలను ఏర్పాటు చేసింది.

ఈవేళ పార్లమెంటు సభ్యులకు అందచెయ్యబడ్డ వైజ్ఞానిక సాంకేతిక శాఖ తాలూకు 1971-72 వార్షిక నివేదిక మూలంగా ఈ వివరాలు తెలిశాయి

వైజ్ఞానిక, సాంకేతికశాఖ 1971 మే నెలలో ఏర్పాటైంది ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ఈ శాఖ తనకు కేటాయించిన పనులను ఇప్పుడిప్పుడే చేపడుతున్నదని మరికొన్ని కార్యక్రమాలను ఇంతవరకు చేపట్టడం జరగలేదని నివేదిక తెలుపుతున్నది

ఈ శాఖ ఏర్పాటు కావడంలో ఉన్నత వైజ్ఞానిక విద్యకు సంబంధించి విద్యామంత్రిత్వశాఖ నిర్వర్తిస్తున్న కొన్ని బాధ్యతలు ఈ శాఖకు అప్పగించబడ్డాయి. వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనాసంస్థ, జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ మొదలైన స్వతంత్ర సంస్థలపై అజమాయిషీ వహించడం. భారతీయ వైజ్ఞానిక కాంగ్రెస్, వైజ్ఞానిక పరిషత్తులు. వైజ్ఞానిక సంఘాలు, పరిశోధనా సంస్థలు మొదలైన వాటికి సహాయగ్రాంటు మంజూరుచెయ్యడం, ఇతర దేశాలతో వైజ్ఞానిక సంబంధాలు నెలకొల్పడంవంటి బాధ్యతలు విద్యాశాఖనుంచి ఈ శాఖకు బదిలీ చెయ్యబడ్డాయి

ఇటీవల ఏర్పాటు చెయ్యబడ్డ వైజ్ఞానిక సాంకేతిక వ్యవహారాల జాతీయసంఘం ద్వారా దేశంలో వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో జరుగుతున్న కృషి యావత్తునూ, ఈ శాఖ పర్యవేక్షించి అవసరమైన మార్గదర్శకత్వాన్ని ఇవ్వగలదు. దేశసామాజిక, ఆర్థిక నియంత్రణలో వైజ్ఞానిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతోధికంగా ఉపయోగించేయడం ఈసంఘం బాధ్యత, ఈ సంఘం చేసిన సిఫార్సులను వైజ్ఞానిక, సాంకేతికశాఖ కార్యరూపంలో చేస్తుంది.

కేంద్ర ప్రభుత్వంలోని వైజ్ఞానిక శాఖలలో సిబ్బందిని చేర్చుకోవడం, వారికి ప్రమోషన్లు ఇవ్వడం మొదలైనవిధానాలను పరిశీలించి వాటిని సంస్కరించేందుకు సంబంధించిన బాధ్యతను వస్తుతం ఈ శాఖ చేపట్టిందని వార్షిక నివేదిక తెలియజేస్తున్నది కేంద్ర మంత్రివర్గ ఆదేశాన్ని పురస్కరించుకొని ఈశాఖ ఈబాధ్యతను నిర్వర్తిస్తున్నది ఈవిషయంలో అవలంబించవలసిన విధానం గురించి ఒక నిర్ణయం తీసుకొనేందుకు ఈశాఖ వైజ్ఞానిక శాస్త్రవేత్తలతో కూడిన ఉన్నతస్థాయి సంఘం ఒకదాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ. ఈ సంఘంచేసిన సిఫార్సులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయనికూడా నివేదిక తెలుపుతున్నది

## సర్దన హైస్కూలు వార్షికోత్సవం

సర్దన, ఏప్రిల్ 16

మెదక్ తాలూకా సర్దన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము ఇటీవల జరిగినది విధానసభ సభ్యుడు శ్రీ కె. రామచందర్‌రావుగారు సైన్స్ ప్రదర్శనము నకు పారంభోత్సవము జరిపారు. ప్రెసిడెంట్ పంచాయతీ సమితి శ్రీ కె. సంగమేశ్వరరెడ్డి ప్రభుత్వ విద్యార్థి వసతి గృహమును ప్రారంభించారు. బహిరంగసభకు, శ్రీ జి. కిషన్‌రావు అధ్యక్షత వహించారు. శ్రీ శోభనాద్రిశాస్త్రి తదితరులు ప్రసంగించారు వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ ఎం ఎ. రషీద్ బహుమతి ప్రధానము చేశారు శ్రీ బి. బాలకృష్ణయ్య ధన్యవాదములతో సమావేశము ముగిసినది,

## జనవరిలో కోటి 88 లక్షల మేర సరుకులు కస్టమ్స్ శాఖ స్వాధీనం

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

కస్టమ్స్‌శాఖ అధికారులు 1972 జనవరి మాసంలో కోటి 88 లక్షల రూపాయలు విలువ చేసే సరుకులు స్వాధీనం చేసుకొన్నారు వీటిలో కోటి 65 లక్షల రూపాయలు విలువ చేసే బంగారం ఉన్నది ఇలా పట్టుకొన్న సరుకులలో నకిలీ సూలు వస్త్రాలు రూ 70 లక్షలు చిత్ర గదియారాలు రూ 36 లక్షలు ఇతర వస్తువులు రూ 40 లక్షలు కూడా ఉన్నాయి

## కోడంగల్ నేతాజీ యువజన సంఘం

కోడంగల్, ఏప్రిల్ 16

కోడంగల్‌లో నేతాజీ యువజన సంఘం. ఆధ్వర్యాన బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు శ్రీ ఎ శంకర లింగం అధ్యక్షతన యువజనుల సమావేశము జరిగింది

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.సి రవీంద్రనాథ్ కార్యదర్శి నివేదిక చదివారు సంఘ కార్యక్రమాలకి జరిగిన ఎన్నికలలో దిగువ పేర్కొన్న వారు ఎన్నికైనారు శ్రీ ఆర్ గౌరీశ్వర్‌రావు అధ్యక్షులు, శ్రీనివాస్‌రెడ్డి, రహమత్‌ఖాన్ ఉపాధ్యక్షులు కె సి రవీంద్రనాథ్ ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్. ఎం. ఎ అయూబ్ ఉపకార్యదర్శులు.

ప్రభుత్వ అధికారులు కళాశాలల ఉపన్యాసకులతో కూడిన సలహా సంఘాన్ని ఎన్నుకున్నారు ఎ భీమయ్య కె అన్నారావు కె రామ్ రెడ్డి సి. హెచ్ సత్యనారాయణ పి కిరికుమార్ రామచందర్‌రావు, ఖలీల్ ఉర్ రహమాన్ యల్. నరసింహాచార్య ఓ. వి. సుభాకర్ ఆర్, అనంత రామన్, ఈ సంఘంలో సభ్యులు,

## పేరూడువేలఏళ్లనాటి బంగారు నాణేలు

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం ఏప్రిల్ 16

ఇక్కడికి సమీపంలోనే ఉన్న తూతకలింగన్నపేట గ్రామంవద్ద రోడ్డు నిర్మాణం పని. సాగుతూండగా ఒక మట్టిముంతలో మూడువేల ఎళ్ళనాటి బంగారు నాణేలు లభించాయి.

ఈ నాణేలమీద గౌతమ బుద్ధ దేవుడు ధ్యాన ముద్రలో యున్నట్లుగా చిత్రింపబడింది ఈనాణేలు తళతళ మెరిసి పోతూ కనిపించాయి ఈ బంగారు నాణేలు కీస్తు పూర్వం 1212 సంవత్సరానికి చెందినవని పురాతత్వశాస్త్రజ్ఞులు ధృవీకరించారు

రోడ్డు పని నిర్మాణానికి తవ్వకం సాగినున్న కూలీలకు ఇంకా ఎక్కువ నాణేలు లభించి ఉంటాయి అయితే యింతవరకు కేవలం 23 మాత్రమే పోలీసులకు దొరికాయని చందుగొండ సబ్ - ఇన్‌స్పెక్టరు శ్రీ రామరాజు అన్నారు

ఒక్కొక్క నాణెం బరువు 25 గ్రాములు ఉన్నది వీనిని స్థానిక సబ్-రిజిస్ట్రారీలో దాఖలు చేసారు

నాగార్జున సాగర్ కాలువ ప్రత్యేకం పని జరుగుతుండగా ఉమ్మంకు సమీపంలో యున్న ఒక గ్రామంలో రెండు వేల సంవత్సరాలకు చెందిన రెండు బుద్ధ విగ్రహాలు యిటీవల దొరికాయిని తెలిసినది కొత్తగూడెం దగ్గరలోనే ఉన్న సుజాత్ నగర్‌వద్ద కూడా కొన్నివేల ఎళ్ళ క్రిందటి బుద్ధవిగ్రహం దొరికింది

## ఆకాశవాణి

మంగళవారం
18-4-1972

### హైదరాబాద్-ఎ
**405.4 M (740 kHz)**

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 అంగములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 మాకు ముఖాముఖి 6-45 వాద్యసంగీతం 6-55 పాడ-పంట 7-02 అంగ్ల ములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 సి వి. కిట్టప్ప 7-45 సంగీత సం 8-00హిందీలో వార్తలు 8-10 అంగములో వార్తలు 8-20 విజయలక్ష్మి: వయొలిన్ 9-00 ప్రసార సమా ప.

ప్రసారము 2

మ॥ 12-05చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము: 1-10 వాద్య గోష్ఠి 1-30 పనిలోపాట 1-55వాతావరణ సూచన, 2-00 అంగములో వార్తలు 2-10 ప్రసార సమా ప.

ప్రసారము 3

సా॥ 5-30 సి వి కిట్టప్ప 5-55 ప్రసార విశేషాలు 6-00 అంగంలో వార్తలు 6-05 పార్లమెంటు వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామసీమలు 7-00 అనగఅనగ కథానికి (పిలలకు) 7-05 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 లలిత సంగీతం: 8-00 చిత్రగీతప్రసారము 8-15 చిత్రసీమ 8-30 సి. వి. కిట్టప్ప 8-45 ముగ్ధమనోహర వయసులో నాటిక 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రము. 9-00 అంగంలో వార్తలు 9-15 మన్నార్‌గుడి కె.పావ్రితి అమ్మాళ్: గోటు వాద్యం 10-30 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమా ప.

### హైదరాబాద్-బి
**217.4 M (1380 kHz)**

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం6-40ఈశ్వరి అలా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం యువవాణి 7.05 లలిత సంగీతం 7-20 పాశ్చాత్య సంగీత 7-30 నేటికార్యక్రమము 7-35 విల్మిగానే 7-45 రేడియో కళాశాల 8-10 హిందూస్థానీ సంగీతం 8-25 చిత్రసీమ 8-40 ఉర్దూలో వార్తలు 9-00 దోందుకాశ్రీకృష్ణ పూర్కర్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 2-00 వాద్య సంగీత్ 2-10 హిందీలో వార్తలు 2-20 ఫిల్మిగానే 2-30 స్త్రీలకు (హిందీ) 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమా ప.

ప్రసారము 3

సా॥ 5-30 యువవాణి హిందూస్థానీ సంగీతం 5-45 చిత్రసీమ 6-00హిందీలో వార్తలు 6-10 రంగుల తెర తెలుగులో కదంబ కార్యక్రమము 6-40 ఫిల్మిగానే 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమము 7-05 కర్ణాటక సంగీతం 7-50 క్రికెట్ రంగ సమీక్ష 8-00హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 వసంగం (హిందీ 8-15 రేడియో వారావళిసారం 8-25 శాస్త్రీయ సంగీత్ 8-35 పార్లమెంటులో నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 ఫిల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 స్వరంగ ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన. ప్రసార సమా ప.

## 20న నిజామాబాద్‌లో మంత్రి రాజారాంకు సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్. ఏప్రిల్, 16

రాష్ట్ర చేనేత శాఖ మంత్రి శ్రీ జి.రాజారాంకు ఈనెల 20న ఇక్కడ సన్మానం జరుగుతుందని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ కె అనంతరెడ్డి అధ్యక్షత వహిస్తారు

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry

9 వ సంయుక్త వారం
రోజూ 4 ఆటలు: 2-30 6-00, 9-30



బీదలపాట్లు
బసంత్ హైదరాబాద్
సెలెక్ట్ బోలారం
నటరాజ్-మహబూబ్‌నగర్
తరువాత మార్పు
సుభాష్-ముషీరాబాద్

42వ సంయుక్త వారం
ప్రేమనగర్

నూర్‌మహల్-అంబర్‌పేట
రోజూ 2-30 6-00, 9-30
జగదీశ్-వనస్థలి
మల్లికార్జున-మాన్యి
— ప్రత్యేకాకర్షణ —
మద్రాస్‌లో, సేమనగరి శతదినోత్సవంలో తారాగణం సాంకేతిక నిపుణులు పాల్గొంటున్న చిత్రం ప్రదర్శనకు తరలివస్తున్నది

సుధ-శాలిబండ
17, 18, 19 20 తారీఖులు
ఉదయం 11-30 గం॥కు
బాలరాజు
తా - ఎ నాగేశ్వరరావు అంజలి, ఎస్ వరలక్ష్మి కీ॥ శరరావు

Prabhat
ఏప్రిల్ 17 18 19, 20 తేదీలు
ఉదయం 11-30 ఆట
కీలుగుర్రం
నాగేశ్వరరావు, అంజలి

14వ సంయుక్త వారం
అమ్మమాట



ప్రభాత్-హైదరాబాద్
రోజూ 4 ఆటలు 2-30, 6-00 9-30
సరసింహాటాకీస్-నాగార్జునసాగర్

14వ సంయుక్త వారం
కలకాలం జానకి

సుదర్శన్
హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45 6-15 9-30
రామా-వరంగల్
ఆరు 4 రోజులు
అంజలి
నిజామాబాద్
రోజూ 2-15 6-15. 9-30
వెంకటలక్ష్మి-ఖమ్మం
జమిని రిలీజ్

19-4-72 బుధవారం ఉదయం 11-30 ఆటతో గొప్ప విడుదల

భరణీ పిక్చర్స్ వారి
అంతా మనమంచికే
భానుమతీరామకృష్ణ
నూతనంగా విడుదలకు సిద్ధం
బసంత్ హైదరాబాద్
రీగల్ ఖైరతాబాద్
అలంకార్ సికిందరాబాద్
నేడే అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం
బసంత్: ఉ: 11-00 నుండి 1-00 గంట, సా: 4-00 నుండి 7-00 గంటలు.
పెచ్చుపరగలవులకు మాత్రమే ఇతరథియేటర్లలో ఆటల వేళలో
దుర్గా-వరంగల్
సుందర్-ఖమ్మం
ఏప్రిల్ 19 నుండి 23 వరకు రోజూ 4 ఆటలు: 11-30, 2-30, 6.00 9-30